# శెట్టిపల్లిలో పంటల పరిశీలన



శెట్టిపల్లి గ్రామంలో వేరుశెనగ పంటను పరిశీలిస్తున్న ఏఓ అరుణకుమారి

**ఆమనగల్లు, జనవరి28, ప్రభాతవార్త:** ఆమనగల్లు మండలం శెట్టిపల్లి గ్రామంలో శనివారం స్థానిక వ్యవసాయాధికారులు పర్యటించారు. ఏఓ అరుణకుమారి శెట్టిపల్లి గ్రామంలోని వేరుసెనగ, మొక్కజొన్న, వరి పంటలను పరిశీలించి రైతులతో ముచ్చటించి పలు సలహాలు సూచనలు అందజేశారు. వేరుశెనగ పంటలో పచ్చ పురుగు, లద్దె పురుగు నివారణకు తీసుకోవలసిన చర్యలతోపాటు అధిక దిగుబడులకు పాటించవలసిన మెలుకువలను ఆమె రైతులకు వివరించారు. కార్యక్రమంలో ఏఈఓ పాలాది సాయిరాం, రైతులు బొచ్చుపల్లి భాస్కర్‌రావు, నరసింహారావు, సింగిని రామయ్య, చిన్న జంగయ్య, శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త



# సీసీఐ కర్మాగారంలో ప్రమాదం

## - ముగ్గురు కార్మికులకు గాయాలు

**తాండూరు, జనవరి 28, ప్రభాతవార్త :** వికారాబాద్ జిల్లా తాండూరు మండల పరిధిలోని కరణ్‌కోట్ శివారులో ఉన్న సీసీఐ సిమెంట్ కర్మాగారంలో ప్రమాదం జరిగింది. ఇద్దరు పర్మినెంట్ ఉద్యోగులతో పాటు ఒక తాత్కాలిక ఉద్యోగికి గాయాలయ్యాయి. ఇందుకు సంబంధించి స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. సీసీఐ కర్మాగారంలో ఇన్స్ట్రుమెంటేషన్ విభాగంలో జి.నవీన్‌కుమార్(జూనియర్ ఇంజనీర్), పి.చంద్రశేఖర్ (టెక్నిషియన్)తో పాటు తాత్కాలిక ఉద్యోగి సునీల్‌కుమార్ (హెల్పర్)గా పనిచేస్తున్నారు. శనివారం కర్మాగారంలో సిమెంట్‌కు ముడి సరుకు తయారు చేసే ప్రీ హీటర్ మరమ్మత్తులు చేస్తుండగా ఒక్కసారిగి ప్రమాదం చోటుచేసుకుంది. ప్రీహీటర్ నుండి వెలువడే పౌడర్ కార్మికులపై పడటంతో ముగ్గురికి తీవ్రగాయాలయ్యాయి. వెంటనే గమనించిన సిబ్బంది వారిని తాండూరులోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రికి తరలించారు. తీవ్రగాయాలు కావడంతో మెరుగైన వైద్యం కోసం నవీన్‌కుమార్, చంద్రశేఖర్ లను హైదరాబాద్‌లోని కాంటినెంటల్ అసుపత్రికి, సునీల్‌ను కర్ణాటకలోని గుల్బర్గా ఈఎస్ఐ ఆసుపత్రికి తరలించారు.

# బీఆర్ఎస్‌లో వేరు కుంపట్లు

- కుర్చీ దింపాలంటూ కౌన్సిలర్ల సంతకాలు
- అవిశ్వాస తీర్మాన ప్రకంపనలు
- కలెక్టర్‌కు నివేదించిన వికారాబాద్, తాండూరు, పరిగి కౌన్సిలర్లు

**ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** ఆరు నెలలుగా రాజుకుంటున్న మున్సిపల్ చైర్మన్ల వ్యవహారం ముదిరి పాకానపడింది. ఫిఫ్టీ ఫిఫ్టీ పదవి ఒప్పందానికి తిలోదకాలు ఇచ్చారన్న ఆగ్రహంగా ఉన్న ఆశావాహులు అవిశ్వాస తీర్మాణం ప్రవేశపెట్టేందుకు సిద్ధమైనారు. కొత్త చైర్మన్లు పదవి చేపట్టి మూడేండ్లు గడిచినందున అవిశ్వాసం ద్వారా వారిని కూలదోయాలని శనివారం తాండూరు, వికారాబాద్ కౌన్సిలర్లు కలెక్టర్ నిఖిలను కలిశారు. వికారాబాద్ మున్సిపాలిటీలో 18 మంది, తాండూరు మున్సిపాలిటీలో 24 మంది కౌన్సిలర్లు తమ చైర్‌పర్సన్లకు వ్యతిరేకంగా సంతకాలు చేశారు. వికారాబాద్ మున్సిపాలిటీలో ప్రస్తుత చైర్‌పర్సన్ చిగుర్లపల్లి మంజులను దించి లంకా పుష్పలతారెడ్డిని కూర్చోబెట్టాలని ఎమ్మెల్యే డాక్టర్ ఆనంద్ అనుకూల కౌన్సిలర్లు నిర్ణయించి కలెక్టర్‌కు నివేదించారు. ఇక తాండూరు చైర్‌పర్సన్ తాటికొండ స్వప్నను పదవి నుంచి దించి వైస్‌చైర్మన్ పీ.దీపను కూర్చోబెట్టేందుకు ఎమ్మెల్యే పీ.రోహిత్‌రెడ్డి వర్గ కౌన్సిలర్లు, కొంతమంది ఇతర పార్టీల కౌన్సిలర్లు



సిద్ధమైనారు. మూకుమ్మడిగా 19 మంది కౌన్సిలర్లు కలెక్టర్‌కు లేఖ అందజేశారు. బీఆర్ఎస్ సభ్యులతో పాటు ఇద్దరు కాంగ్రెస్, టీజేఎస్ కౌన్సిలర్ కూడా హాజరైనారు. ఐదురుగురు బీజేపీ కౌన్సిలర్లు సంతకాలు పెట్టినా కలెక్టరేట్‌కు రాలేకపోయారు. త్వరలో కలెక్టర్ తేదీ ఖరారు చేయవచ్చని సమాచారం. ప్రస్తుతమున్న చైర్‌పర్సన్లను దించేందుకు మూడొంతుల మంది సభ్యుల బలనిరూపణ ఉంటుంది. అనంతరం కొత్త చైర్‌పర్సన్‌ను కూర్చోబెట్టేందుకు సభకు హాజరైన సభ్యులలో సగం కంటే ఎక్కువ మంది ఉంటే సరిపోతుందని చెబుతున్నారు. ఇలా ఉండగా తాండూరులో ఐదుగురు బీజేపీ, ఇద్దరు కాంగ్రెస్ కౌన్సిలర్లు కూడా బీఆర్ఎస్‌కు సంపూర్ణ మద్దతు తెలిపేందుకు సిద్ధం కావడం ఆ పార్టీల అధిష్టానాలను ఇరకాటంలో పడేసింది. రాబోయే అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని పనిచేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థులకు ఇది మింగుడు పడటం లేదు. అయితే, ఈ రెండు పార్టీలలో కొంత మంది పెద్ద నేతలు బీఆర్ఎస్‌కు లోపాయికారిగా వ్యవహరిస్తున్నారని సమాచారం. వారు భారీగా నజరానాలు అందుకునే అవకాశం ఉందని స్థానికంగా చర్చ జరుగుతోంది. అయితే, కుర్చీ కోసం బీఆర్ఎస్‌లో వేరు కుంపటి రగలడం రాజకీయ దుమారం రేపుతోంది. అధిష్టానం ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోకున్నా స్థానికంగా కౌన్సిలర్లు అవిశ్వాస తీర్మాణం వైపు అడుగులు వేయడం విశేషం. ఇలా ఉండగా సభ్యుల పరిగిలో చైర్మన్ జగదీశ్వర్‌రెడ్డి శుక్రవారం రేవంత్‌రెడ్డితో భేటీ కావడంతో ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి కూడా ఆయనను దించేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నారని సమాచారం.

# పోచారంలోని ప్రాథమిక పాఠశాలను సందర్శించిన జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్య



పోచారం మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మరుగుదొడ్లను పరిశీలిస్తున్న జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్య.

**ఘట్‌కేసర్ రూరల్, జనవరి 29, ప్రభాతవార్త:** పోచారం మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను శనివారం జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్య ఆకస్మాత్తుగా సందర్శించి అభివృద్ధి పనులను పరిశీలించారు. మున్సిపల్ పరిధిలోని పోచారం గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు రాష్ట్ర ప్రభుత్వం మన బస్తీ మన బడి కార్యక్రమంలో భాగంగా అభివృద్ధి పనుల నిమిత్తం ఏడు లక్షల 34 వేల రూపాయలు మంజూరు చేసినట్లు తెలిపారు. నిధులతో చేపట్టిన మరుగుదొడ్ల నిర్మాణం, ప్రహారిగోడ ఏర్పాటు, బెంచీలను పరిశీలించారు. అనంతరం అదనపు కలెక్టర్ హరితహారం నర్సరీని పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ బి. కొండల్ రెడ్డి అదనపు కలెక్టర్‌కు మున్సిపల్ ప్రగతి నివేదిక బుక్‌లేట్‌ను అంద జేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్‌తో పాటు కమిషనర్ అ్రర సురేశ్, మున్సిపల్ కౌన్సిలర్ సామల శ్రీలత రెడ్డి, ఏఈ నరేశ్, స్థానిక నాయకులు బద్దం జగన్‌మోహన్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రజిత తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రథసప్తమి ఉత్సవాలు



ఉత్సవాలలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్

**కొడంగల్,జనవరి28,ప్రభాతవార్త :** పేదల తిరుపతిగా ప్రసిద్ధి చెందిన కొడంగల్ శ్రీ మహాలక్ష్మి వేంకటేశ్వర స్వామీ దేవాలయంలో రథసప్తమి ఉత్సవాలను శనివారం నాడు ఘనంగా నిర్వహించారు.రథసప్తమి ఉత్సవాలను ఒకరోజు బ్రహ్మోత్సవం అంటారు.ఉదయం నుండి సాయంత్రం వరకు శ్రీదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారు ఏడు వాహనాలపై భక్తులకు దర్శనం ఇస్తారు.ఉదయం 5 నుండి 7:30 వరకు వాయిద్యం,సుప్రభాతం,తోమాల సేవ,అర్చన,గంట,స్మామీవారికి అభిషేకం. ఉదయం 8గంటల నుండి స్వామీవారి దర్శనం,ఉదయం 9గంటల నుండి రాత్రి 7.30 గంటల వరకు చిన్నశేషవాహన సేవ,గరుడవాహన సేవ,హనుమంత వాహన సేవ,ఉత్సవర్ల అభిషేకం,కల్పవృక్ష వాహనసేవ,సర్వభూపాల వాహన సేవ,చంద్రప్రభ వాహనంపై భక్తులకు దర్శనం కార్యక్రమాలలో మున్సిపాల్ చైర్మన్ జగదీశ్వర్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగిందని ఆలయ ధర్మకర్తలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# మార్కెట్ అధికారులను అడ్డుకున్న గిరిజనులు

**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** తాండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ అధికారులను గిరిజనులు అడుకున్న సంఘటన శనివారం చోటు చేసుకుంది.యాలాల మండలం బషీర్‌మియా తండా వద్ద తాండూరు మార్కెట్ కమిటీ అధికారులు భూములు ఫెన్సింగ్ వేస్తుండగా అవి తాము సాగు చేస్తున్న భూములని అభ్యంతరం వ్యక్తం చేశారు.70 ఏండ్లుగా సాగు చేస్తున్న తమ భూములలో అధికారులు కంచె వేయాలని యత్నించడం అన్యాయం అన్నారు. నిరుడు ఆర్డీవో అశోక్ కుమార్ దృష్టికి తీసుకురాగా పనులు నిలిపి వేసారన్నారు.మరోసారి భూములు సర్వే చేసి హద్దులు వేయాలని గిరిజనులు డిమాండ్ చేశారు.దాంతో అధికారులు,సిబ్బంది వెనుదిరిగారు.

# క్రీడాకారుల బంగారు భవిష్యత్తుకు ప్రభుత్వం కృషి

## -శాట్స్ చైర్మన్ ఆంజనేయగౌడ్

**ఘట్‌కేసర్, జనవరి 28, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ క్రీడారంగాన్ని దేశానికే మార్గదర్శకంగా నిలపడం కోసం క్రీడాకారులను నిరంతరం ప్రోత్సహిస్తున్నారని తెలంగాణ రాష్ట్ర క్రీడాప్రాధికార సంస్థ (శాట్స్) చైర్మన్ డాక్టర్ అంజనేయగౌడ్ అన్నారు. మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ మున్సిపల్ ఎన్ఎఫ్‌సీనగర్ లోపి సిహెచ్ఎల్ఆర్ గార్డెన్స్‌లో శనివారం తెలంగాణ రాష్ట్ర సబ్ జూనియర్ బాలుర, బాలికల తైక్వండో కడేట్ చాంపియన్‌షిప్ 2023 పోటీలను ఆయన ముఖ్యఅతిధిగా విచ్చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా జ్యోతిప్రజ్వలన చేసిన అనంతరం తైక్వండొ పోటీలను ప్రారంభించారు. రాష్ట్రం ఏర్పడక ముందు క్రీడాప్రాంగణాలు నిర్వహణ లేక చెత్త, పందులకు ఆవాసాలుగా ఉండేవని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిరంగాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ రాష్ట్ర కొత్తగా గ్రామాలు, మున్సిపాలిటీలలో గ్రామీణ క్రీడాప్రాంగణాలను ఏర్పాటు చేయిస్తున్నారని తెలిపారు. ప్రతి నియోజకవర్గ కేంద్రంలో ఒక స్టేడియంతో పాటు రాష్ట్రంలోని 12 వేలకు పైగా గ్రామాల్లో క్రీడాప్రాంగణాలను కేసీఆర్ సర్కారు నిర్మిస్తుందని పేర్కొన్నారు. క్రీడారంగానికి సీఎం కేసీఆర్ అందిస్తున్న ప్రోత్సాహంతో నిఖ్కిత్‌జరిన్, ఇషాసింగ్, ఆకుల శ్రీజ, హసముద్దిన్, నందిన వంటి క్రీడాకారులు కామన్వెల్త్ క్రీడల్లో తెలంగాణ క్రీడాకారులు 6 పథకాలను సాధించి దేశంలో 2వ స్థానంలో నిలవడం గర్వకారణమన్నారు. గ్రామీణ నిరుపేద విద్యార్థులు సైతం జాతీయ స్థాయి క్రీడల్లో సత్తాచాటుతున్నారని అంజనేయ గౌడ్ పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో టిఎస్‌టిఏ అధ్యక్షులు ఎం.శ్రీనివాస్, ప్రధానకార్యదర్శి కె.శ్రీహరి, కౌన్సిలర్లు చందుపట్ల వెంకట్‌రెడ్డి, కొమ్మగోని రమాదేవి, బొక్క సంగీత ప్రభాకర్‌రెడ్డి, బండారి అంజనేయులుగౌడ్, ఆర్‌బిఎస్ జిల్లా సభ్యులు డొంకెన బిక్షపతిగౌడ్, మాజీ ఎంపిపి బండారి శ్రీనివాసగౌడ్, కీసరగుట్ట డైరక్టర్ మెరుగు నరేశ్‌గౌడ్, మాజీ సర్పంచులు పోతబత్తిని స్టీవెన్, కనపాల రాజేశ్, వేముల సంజీవగౌడ్, మాజీ ఎంపిటిసి మేకల నర్సింగ్‌రావు, నాయకులు బర్ల హరిశంకర్, కందకట్ల మాధవరెడ్డి, బొక్క విష్ణువర్ధన్‌రెడ్డి, ఎండి.సిరాజ్, నిర్వహకులు సుధీర్, 33 జిల్లాల నుంచి క్రీడా అసోసియేషన్ సభ్యులు, క్రీడాకారులు పాల్గొన్నారు.



రాష్ట్ర స్థాయి తైక్వండో పోటీలను ప్రారంభిస్తున్న దృశ్యం

# విదేశాల్లో ఉంటు స్వదేశి విద్యను ప్రోత్సహించడం అభినందనీయం

## -రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

## -సొంత డబ్బులతో పేద విద్యార్థులకు అడ్వాన్స్ టెక్నాలజితో, నూతన పాఠశాల ఏర్పాటు

**మొయినాబాద్, జనవరి 28, ప్రభాతవార్త :** మొయినాబాద్ మండలంలోని తోల్కట్ట గ్రామంలో ప్రతి పేద విద్యార్థులు చదువుతున్న పాఠశాలలో అన్ని వలతులు ఉండాలని ఆలోచించి విదేశాల్లో ఉంటు కూడ స్వదేశి విద్యను, ప్రభుత్వ బడులను ప్రోత్సహించాలని శశిరావు ఫౌండేషన్, యూనైటెడ్ స్టేట్ ఆఫ్ అమేరికా టెక్సావారి ఆధ్వర్యంలో ప్రభుత్వ బడిలో చదువుతున్న విద్యార్థుల కోసం నూతన ప్రాథమిక పాఠశాల భవనం నిర్మించారు. నూతన భవనం ప్రారంభోత్సవ కార్యక్రమం తోల్కట్ట గ్రామ సర్పంచ్ కనకమామిడి శ్రీనివాస్ ముదిరాజ్ ఏర్పాటు చేశారు, శనివారం ప్రారంభోత్సవ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్సీ వాణిదేవి, గౌరవ అతిథిలుగా చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య హాజరయ్యారు, ఆత్మీయ అతిథులుగా భాస్కర్ రావు,లు హాజరయ్యారు, సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్సీ సురభి వాణిదేవి, ఎమ్మెల్యే కాలే యాదయ్య, చేతులమీదుగా శశిరావు ఫౌండేషన్ ద్వార నిర్మించిన నూతన ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ప్రారంభించారు, అనంతరం రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ విదేశాల్లో ఉంటు స్వదేశి విధ్యకోసం తన యొక్క దన్నాన్ని వెచ్చించి పేద విద్యార్థులకు అన్ని ఉన్నతమైన వసతులు కల్పించి నూతన భవనాన్ని ఏర్పాటుచేసిన శశిరావు పౌండేషన్ భాస్కర్‌రావు, శామల కు ప్రత్యేకంగా దన్యవాధాలు తెలిపారు, రాష్ట్రంలో ఉన్న ప్రతి పేద, బదుగు, బలహీన వర్గాల కు చెందిన విద్యార్థుల కోసం రాష్ట్ర ప్రభుత్వం నాణ్యమైన విధ్యను అందించడానికి రాష్ట్రంలో 11 వందల గురుకుల పాఠశాలలు ఏర్పాటుచేసిందన్నారు, రాష్ట్ర వ్యాప్తంగా 1000 గురుకుల పాఠశాలల్లో జూనియర్ కళశాలలను ఏర్పాటు



నూతన పాఠశాల భవనాన్ని ప్రారంభిస్తున్న, విధ్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్సీ సురభి వాణిదేవి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, శశిరావు ఫౌండేషన్ చైర్మెన్ భాస్కర్ రావు, జెడ్పిటీసి కాలే శ్రీకాంత్, ఎంపీపీ నక్షత్రం జేవంత్, తధితరలు

చేసిందని తెలిపారు, రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రభుత్వ బడుల అభివృద్ధి కోసం మన ఊరు, మన బడి కార్యక్రమాన్ని ఏర్పాటుచేసి 7500 కోట్ల బడ్జెట్ కేటాయించిందన్నారు, తోల్కట్ట సర్పంచ్ శ్రీనివాస్ ముదిరాజ్ ఎన్నో మార్లు నా దగ్గరి వచ్చి మా గ్రామంలో విద్యార్థుల కోసం నూనత భవన నిర్మాణం చేసి ప్రారంబోత్సవానికి రావాలని కోరడంతో ఎంతో సంతోషంగా వచ్చానని అన్నారు, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ... అన్ని దానాల కెళ్లా విద్యాదానం గోప్పదని, విద్యార్థుల కోసం నూతనంగా బడిని నిర్మించి ఇచ్చిన శశిరావు ఫౌండేషన్, భాస్కర్‌రావు, కు శామలకు ప్రత్యేకంగా దన్యవాధాలు తెలుపుతు, విద్యా ధానం చేసిన మీరు ఎంతో గోప్ప వాళ్లు అంటు వారిని సన్మానించారు, ఎస్సీ, ఎస్టీలకు విదేశి విధ్య కోసం ప్రభుత్వం అంబేద్కర్ వోవర్‌సిస్ స్కాలర్షిఫ్‌లను అందిస్తుందని, నాణ్యమైన విధ్యను అంధించడం కోసం ప్రభుత్వం చిత్త శుద్దితో పనిచేస్తుందని తెలిపారు, ఇంత



శశిరావు ఫౌండేషన్ భవననిర్మాణ దాతలు భాస్కర్‌రావు, శామలను సన్మానిస్తున్న ఎమ్మెల్యే కాలలే యాదయ్య, సభితా ఇంద్రరెడ్డి, తదితరులు

మంచి కార్యాక్రమాన్ని తలపెట్టి పాఠశాల భవన నిర్మాణ దాతలను గౌరవించి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటుచేసిన సర్పంచ్ శ్రీనివాస్ ముదిరాజ్‌ను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం పాఠశాల విద్యార్థులతో నృత్యాలు చేసి అందరిని అల్లరించారు, ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ సురభి వాణిదేవి, జెడ్పీటీసి కాలే శ్రీకాంత్, ఎంపీపీ నక్షత్రం జేవంత్, తోల్కట్ట గ్రామ సర్పంచ్ కనకమామిడి శ్రీనివాస్ ముదిరాజ్, మండల ఎంపీటీసీలు కనకమామిడి ఎంపీటీసి ప్రభావతి గణేష్ రెడ్డి, రెడ్డిపల్లి ఎంపీటీసి మోర్ర శ్రీనివాస్, చిన్నమంగళారం ఎంపీటీసి బట్టుమల్లేష్, ఎత్బార్‌పల్లి సర్పంచ్ నవనీతా రాజు, ఎంపిడివో సంధ్య, ఎమ్ఈవో వెంకటయ్య, సర్దానగర్ మార్కెట్ కమీటి వైస్ చైర్మెన్ రహుఫ్, టీఆర్ఎస్ మండల వైస్ ప్రసిడెంట్ గునూగుర్తి జేవంత్, బీఆర్ఎస్ నాయకులు నర్సింహారెడ్డి, ముదిగోండ రవియాదవ్, బీఆర్ఎస్ మండల యుత్ అధ్యక్షుడు పూసల పరమేష్, హిమాయత్‌నగర్ రాఘవేందర్ యాదవ్, కట్టమీది ప్రకాష్, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జవహర్‌నగర్ మేయర్‌పై అవిశ్వాస తీర్మానానికి పావులు కదుపుతున్న

# అసమ్మతి కార్పొరేటర్లు?

- కలెక్టరేట్‌లో నోటీసులు ఇచ్చిన 20మంది అసమ్మతి కార్పొరేటర్లు..
- తరువాత క్యాంపునకు వెళ్లిన వైనం
- మంత్రి మల్లారెడ్డి సంబంధిత అధికారులకు నోటీసులు తీసుకోవద్దని చెప్పి ఉంటారని అనుమానం?
- ఎట్టకేలకు వారి నుంచి కలెక్టరేట్‌లో నోటీసులు తీసుకున్న వైనం
- ఈ విషయంపై కలెక్టర్‌ను కలిసినట్లు సానుకూలంగా స్పందించారన్న న్యాయవాది



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వద్ద జవహర్‌నగర్ మున్సిపల్ కార్పోరేషన్‌కు చెందిన 20మంది అసమ్మతి కార్పోరేటర్ల తరపున వచ్చి నోటీసుల విషయంపై మాట్లాడుతున్న న్యాయవాది దృశ్యం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి జనవరి 28, ప్రభాతవార్త** మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా పరిధిలోని జవహర్‌నగర్ మున్సిపల్ కార్పోరేషన్ మేయర్ మేకల కావ్యపై అవిశ్వాస తీర్మాణం పెట్టటానికి సుమారు 20మంది అసమ్మతి కార్పోరేటర్లు కలెక్టరేట్‌లో నోటీసులు ఇచ్చి క్యాంపునకు బయలు దేరారు. శనివారం ఉదయం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌కు జవహర్‌నగర్‌లోని అసమ్మతి కార్పోరేటర్లు అంతా మేయర్‌పై అవిశ్వాసం పెట్టటానికి నోటీసులు ఇవ్వటానికి కలెక్టరేట్‌కు వచ్చారు. అయితే నోటీసులు తీసుకోవటానికి సంబంధిత అధికారులు ముందుగా స్పందించలేరని, ఈ విషయంపై వారు న్యాయవాదిని సంప్రదించటం, ఆయన కలెక్టరేట్‌కు వచ్చి మాట్లాడటం ప్రాధాన్యతను సంతరించుకుంది. అయితే కలెక్టరేట్‌లోని (ఇన్‌వార్డులో) నోటీసులు ఇచ్చి వారు క్యాంపునకు వెళ్లినట్లు విశ్వసనీయ సమాచారం. అసమ్మతి కార్పోరేటర్లు కలెక్టరేట్‌లో నోటీసులు ఇవ్వటానికి వస్తే సంబంధిత అధికారులు స్పందించకపోవటం పట్ల అసంతృప్తిని వ్యక్తం చేసినట్లు, దీంతో చివరకు కలెక్టరేట్‌లో (ఇన్‌వార్డులో)ఇవ్వటం జరిగిందని సంబంధితులు పేర్కొన్నారు. ఈ విషయంపై అసమ్మతి కార్పోరేటర్ల తరపున వచ్చిన న్యాయవాది కలెక్టరేట్‌కు వచ్చి కార్పోరేటర్ల నుంచి నోటీసులు ఎందుకు తీసుకోవటం లేదని కలెక్టరేట్‌లో సంబంధిత అధికారులను ప్రశ్నించినట్లు సమాచారం. అయితే నోటీసులు ముందుగా తీసుకోలేదని, ఆ తరువాత తీసుకున్నారని, ఈ విషయంపై జిల్లా కలెక్టర్‌ను కూడ కలిసినట్లు కలెక్టరేట్ వద్ద న్యాయవాది వివరించారు. ఈ విషయంపై కలెక్టర్ కూడ సానుకూలంగ స్పందించారని అన్నారని న్యాయవాది పేర్కొన్నారు. అయితే ఇదీ ఇలా ఉండగ మేడ్చల్ నియోజకవర్గంలోని జవహర్‌నగర్ మున్సిపల్ కార్పోరేషన్ మేయర్ మేకల కావ్యపై 20మంది అసమ్మతి కార్పోరేటర్లు అసంతృప్తితో ఉండి అవశ్వాసం పెట్టటానికే నిర్ణయించుకుని నోటీసులు సిద్దం చేసి కలెక్టరేట్‌కు వస్తే సంబంధిత అధికారులు తీసుకోవటానికి ముందుకు రాలేరని అయితే దీనిలో మేడ్చల్ ఎమ్మెల్యే,రాష్ట్ర మంత్రి సిహెచ్ మల్లారెడ్డి సంబంధిత అధికారులకు నోటీసులు తీసుకోవద్దని చెప్పటం వల్లనే అధికారులు నేరుగా నోటీసులు తీసుకోలేనట్లు ఈ విషయం కలెక్టరేట్ వద్ద చర్చనీయాంశంగ మారింది. అసమ్మతి కార్పోరేటర్లలో డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ కూడ అసమ్మతి కార్పోరేటర్ల వెంట ఉండటం, మొత్తం 28మంది కార్పోరేటర్లలో 20మంది కార్పోరేటర్లు అసంతృప్తిలో ఉండి అసమ్మతిగా మారి నోటీసులు ఇవ్వటానికి సిద్దం కావటం చర్చనీయాంశంగ మారింది. నోటీసులపై సంతకాలు చేసి 20మంది కార్పోరేటర్లు క్యాంపునకు బయలు దేరినట్లు,ఫోన్లు కూడ స్విచ్‌ఆఫ్ చేసి వెళ్లినట్లు పలువురు పేర్కొనటం జరిగింది. స్థానిక ఎమ్మెల్యే,మంత్రి మల్లారెడ్డి నియోజకవర్గం జవహర్‌నగర్ మున్సిపాల్టీలో అసమ్మతి కార్పోరేటర్లు అసంతృప్తిలో ఉండి క్యాంపునకు బయలు దేరి వెళ్లటం ప్రత్యేకతను చోటు చేసుకుంది. అసమ్మతి 20మంది కార్పోరేటర్లలో కార్పోరేటర్ కె.నిహారికగౌడ్‌తో పాటు పలువురు కలెక్టరేట్‌కు వచ్చి వెళ్ళటం జరిగింది. కలెక్టరేట్ వద్ద ఉదయం నుంచి సాయంత్రం వరకు జవహర్‌నగర్ అసమ్మతి కార్పోరేటర్ల నోటీసుల విషయం చర్చనీయాంశంగ మారి రాజకీయ దుమారంగ మారింది.



# కాంగ్రెస్ పార్టీని గడప గడపకు తీసుకెళ్లండి

## - టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి వీర్లపల్లి శంకర్

**కొందుర్గు, జనవరి 28, (ప్రభాతవార్త) :** కాంగ్రెస్ పార్టీని గడప గడపకు తీసుకెళ్లి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించి పార్టీని మరింత పటిష్టం చేయాలని ఆ పార్టీ టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి వీర్లపల్లి శంకర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో కొత్తగా ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఇందిర భవన్‌ను ఆయన ప్రారంభించారు. అంతకుముందు ఆయన మండల ముఖద్వారం శ్రీరంగాపూర్ వద్ద కార్యకర్తలు నాయకులు ఘన స్వాగతం పలికారు. అక్కడి నుంచి ఆయన కార్యకర్తలతో కలిసి కొందుర్గు వరకు నిర్వహించిన బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, రాష్ట్రంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ త్యాగఫలితమే తెలంగాణ ఏర్పాడిందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుబంధు ఇచ్చి రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో విఫలం చేశారన్నారు. బంగారు తెలంగాణ అనే పదేపదే చెప్పే ముఖ్యమంత్రి రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారని ఆరోపించారు. ముఖ్యమంత్రితో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రజా సేవను వదిలి సంపాదన కోసం పని చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో టీఆర్ఎస్ పార్టీ విశ్వాసం కోల్పోయినందుకే కేసీఆర్ బీఆర్ఎస్‌ను స్థాపించారన్నారు. కేసీఆర్ ఎన్ని నాటకాలు ఆడిన ప్రజలు ఆయనను ఇంటికి పంపటం ఖాయమన్నారు. ఈ సంవత్సరమే ఎన్నికలు ఉన్నందున ప్రతి నాయకుడు కార్యకర్తలు, అభిమానులు కలిసి కట్టుగా రాత్రిబంవళ్లు కష్టపడి కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేయాలని కోరారు. ఏ అవసరం వచ్చిన అన్ని వేళల తాను అందుబాటులో ఉంటానని ఎవ్వరూ అధైర్యాపడవద్దని ఆయన కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్‌రాజ్‌గౌడ్, మండల కాంగ్రెసన అధ్యక్షుడు కృష్ణారెడ్డి, ఓబీసీ సెల్ అధ్యక్షుడు నాయినోనిపల్లి చంద్రశేఖర్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు బోరిగ నరేందర్, మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు గూడెం వజ్రమ్మ, నాయకులు పురుషోత్తంరెడ్డి, జితేందర్‌రెడ్డి, అంజిరెడ్డి, మల్లేష్‌గౌడ్, గోవర్ధన్‌గౌడ్, చిల్కమర్రి నర్సింహ్మ, కండక్టర్ రాంచంద్రయ్య, రమేష్, మహేందర్, రామగళ్ల శ్యాంకుమార్, రవీందర్‌గుప్తా, చన్‌వల్లి ఆంజనేయులు, శిర్పమల్లేష్, గాలి శ్రీను, నన్నే సాబ్, పిల్లు రజిత, చెక్కల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న వీర్లపల్లి శంకర్.

# మొగి పురుగుతో వరి పంటలు నష్టం

## ఎన్ని సార్లు పిచికారి చేసిన పురుగులు మాత్రం చావడం లేదు

**దుబ్బాక (అక్బర్‌పేట భూంపల్లి), జనవరి 25, ప్రభాతవార్త:** ఆరుగాలం కష్ట పడి వ్యవసాయం చేస్తే నేడు రైతుకి చివరికి అప్పే మిగులుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దుబ్బాక మండలంలోని అధిక శాతం మంది రైతులు వరి సాగుపై మాత్రమే ఆదారపడి జీవిస్తున్నారు. వ్యవసాయ సాగుకోసం రైతు అప్పు తీసుకువచ్చి కొద్దో గోప్పో పోలంలో నాటు వేస్తే మొగి పురుగుతో మొదటికే మోసం తీసుకువచ్చె విధంగా తయారైంది. నాటు వేసిన నాటి నుండి మొదలు మొగి పురుగుకు మందులు చల్లడం కాని పురుగు మాత్రం చావడం లేదు. వ్యవసాయాధికారులు రాసిచ్చిన మందులుకాని, ఆగ్రోస్‌లో తీసుకు వచ్చిన మందులు గాని, పర్టీలైజర్‌లో తీసుకు వచ్చిన మందులు మొగి పురుగులపై ఏ మాత్రం ప్రభావం చూపడం లేదు. మొగి పురుగు నివారణకు గులికలు ఎన్ని సార్లు పొలంలో చల్లిన, స్ప్రేలు ఎన్ని సార్లు పిచికారి చేసిన మొగి పురుగు మాత్రం ఎంతకు చావడం లేదు. నేడు మార్కెట్‌లో నకిలి విత్తనాలు, నకిలి మందులతో వ్యాపారులే లబ్ధిపొందుతున్నారు తప్ప రైతులు ఎంత కష్టపడిన వ్యవసాయంతో లాభ పడిన దాకలే లేవు. పొలంలో మొలక చల్లిన నాటి నుండి పంట చేతికి వచ్చేంత వరకు విచిత్రమైన రోగాలు వరి పంటపై ప్రభావం చూపుతుంటాయి. నాటి నుండి నేటి వరకు రైతు రైతుగానే ఉంటున్నాడు తప్ప రైతు నిజంగా లబ్ధి పొందడం లేదు. ప్రభుత్వం వ్యవసాయం కోసం రైతులను ఎంతగానో ప్రోత్సహిస్తున్నపటికి విచిత్రమైన రోగాలతో పంట మాత్రం రైతు చేతికి రాలేక పోతుంది. వరికి ఒక వైపు మొగి పురుగులు, తెగుల్లు అయితే మరో వైపు చేసిన అప్పులతో రైతు రోజు రోజుకి బాధపడుతు న్నాయి. ఇప్పటికైనా మొగి పురుగు నివరణకు తగిన చర్యలు తీసుకుని రైతులను ఆదుకోవాలి.

### మొగి పురుగు నివారణకు గులికలు వాడాలని సూచించాం

**దుబ్బాక మండల వ్యవసాయాధికారి ప్రవీన్**

దుబ్బాక మండల పరిధిలో మొత్తం వరి సాగు 20 వేల ఎకరాలు చెయ్యడం జరిగిందని, వరి పంట మొత్తంలో 50 శాతం వరకు మొగి పురుగు ప్రభావం ఉందని తెలిపారు. కొంత మంది రైతులకు మొగి పురుగు నివారణకు గులికలు వాడాలని సూచిచడం జరిగిందని తెలిపారు. ఎక్కడైతే మొగి పురుతో పంట నష్టం జరుగుతుందో ఆ పంట పోలాన్ని పరిశీలించి నివారణకు తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.



పంట చేను నాశనం చేస్తున్న మొగి పురుగులు

## సిఎం సహాయనిధి చెక్కుల పంపిణీ



చెక్కులు అందిస్తున్న ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి.

**దోమ.జనవరి 28 ప్రభాతవార్త :** ఆపదలో ఉన్న వారికి ముఖ్యమంత్రి కేసిఆర్ ద్వారా అందిస్తున్న సహాయాన్ని అందరు సద్వినియోగం చేసుకోవాలని పర్గి ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి అన్నారు.శనివారం దోమ మండల పరిధిలోని మోత్కూర్ గ్రామానికి చెందిన వారికి సిఎం సహాయనిది తమ నివాసంలో చెక్కులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామములో మొత్తం ఏడుగురికి సహాయనిదులు మంజురు అయినట్లు తెలిపారు. చింతలలక్ష్మికి ఒక లక్షా,బొంరాసిఅంజిలమ్మకు యాబై రెండు వేలు, మంచవోని చంద్రయ్యకు నలుపై ఎనమిది వేలు, బోయిని నర్సిములుకు ముప్పయి వేలు,గొడుగోనిపల్లి అనంతయ్యకు ఇరువై తోమ్మిది వేలు, గడ్బల పల్లవికి ఇరువై ఎనమిది వేలు, గునిగరి శ్రీలతకు ఇరువైఒక్క వేలు మంజురు అయినట్లు,మొత్తం మూడు లక్షలతొమ్మిదివేల చెక్కులు అందించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి నాగిరెడ్డి, వైస్ యంపిపి మల్లేశం,సంపల్లి మల్లేశం,శశిదర్‌రెడ్డి పాల్గోన్నారు.

## కార్యాలయ నిర్మాణానికి భూమిపూజ



**నాగారం జనవరి28,ప్రభాతవార్త :** నాగారం మున్సిపాలిటీ 9.వార్డు బాపూజీ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయ నిర్మాణం కోసం భూమిపూజ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ ముఖ్యఅతిథిగా పాల్గొని పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కాలనీ వాసుల అవసరాల కోసం భూమి ఇచ్చిన బైరెడ్డి మల్లారెడ్డికి ధన్యవాదాములు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు యాకయ్య,ప్రధాన కార్యదర్శి అబ్బోజు రాం సుధాకర్,శివశంకర్,సత్యం రాజు,శ్రీనివాసు, యాదయ్య, చంద్రయ్య, శ్రీనివాస్ రెడ్డి,సోమరాజు,రమేష్, హాసన్,ఉదయమ్మ, నాగలక్ష్మి, రాయుడు,మానస మహేష్,రాజ్ కుమార్ గౌడ్,సతీష్ కుమార్,సిద్దులు,శాంతి కుమార్,ఉపేంద్ర చారి,తదితరులు పాల్గొన్నారు.

### షాబాద్ మండల పాస్టర్స్ కమిటీ అధ్యక్షుడిగా సామ్యూల్ ఎన్నిక



షాబాద్ మండల పాస్టర్స్ నూతనంగా ఎన్నకైన కమిటి

**చేవెళ్ళ, జనవరి 28, ప్రభాతవార్త** షాబాద్ మండల పాస్టర్స్ కమీటి నూతన అధ్యక్షుడుగా ఎంఎం సామ్యూల్‌ను ఏకగ్రీవంగా శనివారం ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడుగా ఎస్ లింగం, కార్యదర్శిగా డి.రాజేందర్, సహాయ కార్యదర్శిగా రవి శాంసన్, కోశాధికారిగా పి.యాదయ్యలను ఎన్నుకున్నారు.

## పంచాయతీకి సభ్యుల భాగస్వామ్యం అవసరం



దోమ సమావేశంలో సర్పంచ్ రాజిరెడ్డి

**దోమ.జనవరి 28 ప్రభాతవార్త :** గ్రామ అబివృద్ధికి వార్డు సభ్యుల అవసరం అని దోమ సర్పంచ్ రాజిరెడ్డి అన్నారు.శనివారం నాడు దోమ గ్రామపంచాయతీలో సాదారణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దోమ గ్రామములో ఇప్పటి వరకు సిసి రోడ్లు,అండర్ డ్రైనేజి పనులు చేశామని,ఇంకా మిగిలిన పనులు వార్డు సభ్యుల సహాకారంతో, వార్డుల్లో ఉన్న పనులు చేసెందుకు వారికే అప్పగిస్తామని తెలిపారు. ఈ విషయంపై కొందరు వార్డు సభ్యులు ముందుకు వచ్చారని,ఇంకా కొందరు ముందుకు రావాలని కోరారు. గ్రామము వార్డుల్లో ఉన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకు జిపి నిదుల ద్వారా చేయుటకు గ్రామ పంచాయతీ తీర్మాణం చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గోపాల్‌గౌడ్,కార్యదర్శి చంద్రశేఖర్,వార్డు సభ్యులు,లక్ష్మణ్, వసంత్ రావు, రమేశ్, నిరోషా,గౌస్, అంజిల మ్మ,కావలి అంజిలయ్య, నరేందర్‌రెడ్డి,తదితరులు పాల్గోన్నారు.

## గుర్తు తెలియని మహిళ మృత దేహం లభ్యం

**ఇబ్రహీంపట్నం, జనవరి 28,ప్రభాతవార్త:** ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని పెద్ద చెరువులో శనివారం గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యమయినట్లు ఇబ్రహీంపట్నం సిఐ రామకృష్ణ తెలిపారు.పెద్ద చెరువులో మహిళ మృతదేహం తెలియాడుతుంటం గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందజేశారు. దీంలో పోలీసులు చెరువు వద్దకు చేరుకోని మృతదేహాన్ని బయటకు తీయించి పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. మృతురాలు సుమారు 30 సమత్సరాల వయస్సు కలిగి ఉంటుందని, పింక్,ఎరుపు రంగుల దుస్తులు అదేవిదంగా రొల్డు గోల్డు చెవి రింగులు కలిగి ఉందని అన్నారు.మహిళ మృతదేహాన్ని గుర్తు పట్టిన వారు ఇబ్రహీంపట్నం పోలీసులకు లేద 8333993279కు పోన్ ద్వార సంప్రదించాలని కోరారు.పోలీసులు కేసు నమోదు చేసుకోని ధర్యాప్తు చేస్తున్నారు.

## శివ భక్తుల మాల ధారణ

**బషీరాబాద్,జనవరి 28,ప్రభాతవార్త:** బషీరాబాద్ మండల పరిధిలోని నీళ్ళపల్లి గ్రామం శ్రీ ఏకాంబరి రామ లింగేశ్వర ఆలయం వద్ద శనివారం నాడు 60 మంది శివ భక్తులు శివమాలను ధరించారు.ఈ సందర్భంగా శివ స్వాములు మాట్లాడుతూ శివమాల ధరించటం ఎన్నోజన్మల పుణ్యమని అన్నారు.

### ఆదర్శ పాఠశాలలో అడ్మిషన్లు ప్రారంభం

**బషీరాబాద్,జనవరి 28,ప్రభాతవార్త:** బషీరాబాద్ మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలని పాఠశాల ప్రిన్సిపల్ ఆల్తమాష్ జహంగీర్ శనివారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. దరఖాస్తులు ఆన్‌లైన్‌లో చేసుకోవాలని,ఫిబ్రవరి 15 నాటికి దరఖాస్తుల గడువు ముగుస్తుందని అన్నారు. పాఠశాలలో మెరుగైన విద్యబోధన నీట్,ఐఐటి పోటి పరీక్షలకు సంసిద్దం చేయటం ప్రొజెక్టర్ డిజిటల్ తరగతుల బోధన,విశాలమైన క్రీడా మైదానం, బాలికలకు ఉచితంగా ఆరోగ్య కిట్లు పంపిణీ,ఒకేషనల్ కోర్సులు కలవన్నారు.

## ముదిరాజ్ మహిళ కమిటీ నూతన కార్యవర్గం

**నంగునూర్, జనవరి 28, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన నంగునూర్‌లోని ముదిరాజ్ భవనంలో శనివారం ముదిరాజ్ మహిళా నూతన గ్రామ కమిటీ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా జంగిటి రాజమణి,ఉపాధ్యక్షులుగా కొండిల్ల వనజ, ప్రధాన కార్యదర్శిగా సొప్పరి మంజుల, కార్యవర్గ సభ్యులుగా బీమరి లలిత,గుండబోయిన కవిత, గొడుగు భూలక్ష్మి, గౌరబోయిన మంజుల, బోనగిరి నరసవ్వ, కన్నారపు స్వప్న తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ముదిరాజ్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## బండి స్నిగ్ధకు అభినందనలు



బండి స్నిగ్ధను సన్మానిస్తున్న దృశ్యం

**బెజ్జంకి, జనవరి 28, ప్రభాతవార్త :** జాతీయ అర్చరీ చాంఫియన్ షిప్ అండర్-14 ఒపెన్ అండర్-9 విభాగాల్లో మండల పరిధిలోని దాచారం గ్రామానికి చెందిన బండి స్నిగ్ధ మూడు స్వర్ణ పతకాలను సాధించారు. దీంతో శనివారం సర్పంచ్ పెంటమీది శ్రీనివాస్‌గౌడ్ గ్రామ పంచాయతీ అవరణలో బాలుడిని శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్‌లో విలు విద్యలో మరిన్ని అద్భుతమైన రికార్డులను సాధించి తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### గీతా పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులుగా పరుశరాములు



నియామకం పత్రం అందుకుంటున్న దృశ్యం

**మిరుదొడ్డి, జనవరి 28, ప్రభాతవార్త :** మిరుదొడ్డి గీతా పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులుగా నేరండ్ల పరశురాములు ఎన్నికయ్యారు. శనివారం మండల కేంద్రంలో గీతా పారిశ్రామిక సంఘం సభ్యులు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా చాట్లపల్లి బాలమల్లగౌడ్, కార్యదర్శిగా చెన్నె లచ్చయ్య, డైరెక్టర్లుగా చాట్లపల్లి పరశురాములు, నేరండ్ల భూపాల్‌గౌడ్, చందాపురం మల్లేశం, వంగ నారాయణ, కంచర్ల రమ, ఎల్లగొని మాధవిలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు నేరండ్ల పరశురాములు మాట్లాడుతూ మిరుదొడ్డి గీత పరిశ్రమను అభివృద్ధి చేస్తానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## బిఎస్‌పిని బలోపేతం చేయడమే లక్ష్యం

**నియోజకవర్గ ఇంచార్జి : మంద పాండు**



బిఎస్‌పి యూత్ విభాగం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా ఎన్నికైన దృశ్యం

**చిన్నకోడూరు, జనవరి 28, ప్రభాతవార్త:** బిఎస్‌పి యూత్ విభాగం మాచాపూర్ గ్రామశాఖ అధ్యక్షులుగా గాజుల రాజు, ప్రధాన కార్యదర్శిగా పేరబోయిన సాయికుమార్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు బిఎస్‌పి సిద్దిపేట నియోజకవర్గం ఇంచార్జి మంద పాండు తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గ్రామ స్థాయిలో బిఎస్‌పిని బలోపేతం చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. బహుజనుల రాజ్యాధికారంతోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. బిఎస్‌పి అధినేత తెలంగాణ యువ నాయకుడు అర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ నాయకత్వంలో తెలంగాణలో బిఎస్‌పిని అధికారంలోకి తీసుకరావడానికి కృషి చేయడం జరుగుతుందన్నారు.పార్టీ నాయకులు ప్రసాద్, మల్లయ్య, ఎల్లయ్య, ప్రశాంత్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం

**జగదేవ్‌పూర్, జనవరి 28 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన వడ్లకొండ నర్సయ్య, అలిరాజపేట గ్రామానికి చెందిన రాచమల్ల మల్లయ్యలు అనారోగ్యంతో మృతిచెందగా విషయం తెలుసుకున్న జగదేవ్‌పూర్ మండల రజక సంఘం అధ్యక్షుడు రాచమల్ల ఎల్లేశ్ మృతుల కుటుంబాలను శనివారం పరామర్శించి రూ.5వేల చొప్పున రూ.10వేల ఆర్థిక సహాయం అందజేశారు. రజక సంఘం నాయకులు రాచకొండ యాదగిరి, వడ్లకొండ శ్రీనివాస్, రాచమల్ల శ్రీనివాస్, సీతయ్య, రాచకొండ బాల్‌నర్సయ్య, అక్కరాజు కనకయ్య, రాజయ్య, మర్రిగడ్డ తిరుపతి, శ్రీనివాస్, పరదేశి బిక్షపతి, రాచమల్ల రమేష్, నారాయణ, పాండు, కిష్టయ్య, బాలయ్య, దర్గయ్య, గణేష్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.



ఆర్థిక సహాయం అందజేస్తున్న రజక సంఘం మండల అధ్యక్షుడు ఎల్లేశ్



ఘట్‌కేసర్ మున్సిపల్ ఎన్ఎఫ్‌సి నగరలోని సిహెచ్‌ఎల్‌ఆర్ గార్డెన్స్‌లో శనివారం రాత్రి తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ బాలికలు,బాలుర ఛాంపియన్‌షిప్ పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులను ప్రదానం చేస్తున్న కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి,
ప్రభాతవార్త ఘట్‌కేసర్

## 30న శామీర్‌పేటలోని శ్రీసాయి ముక్తిధామం 18వ వార్షికోత్స బ్రహ్మోత్సవాలు

**శామీర్‌పేట, జనవరి 30, ప్రభాతవార్త** ఈ నెల 30వ తేదీన (సోమవారం) శామీర్‌పేటలోని శ్రీసాయిముక్తిధామం 18వ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు నిర్వహించటానికి నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనున్నందున అన్ని ఏర్పాట్లు చేయటం జరుగుతుందని ఆలయ ముక్తానందస్వామి-కె.నరేంద్రబాబు తెలిపారు. శామీర్‌పేటలోని శ్రీసాయిబాబ ఆలయంలో ప్రతి ఏటా బ్రహ్మోత్సవాలను నిర్వహించటం జరుగుతుందని అన్నారు. దీనిలో యాజ్ఞీకులు ప్రతిష్టాచార్య అర్వపల్లి కామేశ్వరశాస్త్రి ఆధ్వర్యంలో భక్తులు పాల్గొని శ్రీసాయినాధుని ఆశీస్సులు పొందాలని ఆయన సూచించారు. ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమం, భక్తి భజన కార్యక్రమం జరుగనుంది. శామీర్‌పేట ఉమ్మడి మండలంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు శ్రీసాయిబాబను దర్శించుకోనున్నారు.

## ప్రభుత్వ భూములను కాపాడాలి

**పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు : అత్తు**

**సిద్దిపేట రూరల్, జనవరి 28, ప్రభాతవార్త :** సిద్దిపేట జిల్లా కేంద్రంలో చెరువులు, శిఖం భూములు కబ్జాకు గురవుతున్న మున్సిపల్, రెవెన్యూ అధికారులు పట్టించుకున్న పాపానపోవడం లేదని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.డి.ఇమామ్(అత్తు) అన్నారు. శనివారం అయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వానికి చెందిన స్థలాలను కొందరూ రియల్ వ్యాపారులు, అధికార పార్టీకి చెందిన నాయకులు కబ్జాలు చేస్తున్న పట్టించుకునే వారే లేరని తెలిపారు. ప్రభుత్వ భూములను, చెరువులు కబ్జాలకు గురి కాకుండా చూడాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహారిస్తున్నారని పేర్కొన్నారు. మున్సిపల్, రెవెన్యూ అధికారులు మామూళ్లు తీసుకుంటూ చెరువులు, ప్రభుత్వ భూములు కబ్జాలకు గురవుతున్న పట్టించుకోవడం లేదని అయన అరోపించారు. పట్టణంలోని పలు చెరువులను రియల్ వ్యాపారులు మట్టితో పూడ్చి వేస్తున్న పట్టించుకోవడం లేదన్నారు. చెరువులను, ప్రభుత్వ భూములను కబ్జాలు చేసి అపార్టుమెంట్లు,విల్లాలు నిర్మించడానికి మున్సిపల్ అధికారులు అనుమతులు ఏలా ఇస్తారని ప్రశ్నించారు. రెవెన్యూ, మున్సిపల్ అధికారులు ఇప్పటికైనా స్పందించి ప్రభుత్వ భూములను, చెరువులు కబ్జాలకు గురి కాకుండా చూడాలన్నారు. ఏ మాత్రం నిర్లక్ష్యం చేసిన సేవ్ సిద్దిపేట పేరుతో కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో అందోళనలు చేస్తామన్నారు. సమావేశంలో ఫయాజుద్దీన్, గయాజుద్దీన్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా బాట లక్ష్మీనృసింహ్మాస్వామి శాంతి కళ్యాణం మహోత్సవం

**మర్కుక్, జనవరి 28 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని గణేష్‌పల్లి గ్రామంలో గల శ్రీ బాట లక్ష్మీనృసింహ్మాస్వామి శాంతి కళ్యాణ మహోత్సవం శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవానికి ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డిలు హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. కెసిఆర్ ప్రభుత్వం హయాంలోనే ఆలయాలు అభివృద్ధి చెందుతున్నాయని తెలిపారు. శ్రీ బాట లక్ష్మీనృసింహ్మాస్వామి కోరిన కోరికలు తీర్చే స్వామివారని కొనియాడారు. పురాతన దేవాలయాలకు కూడా దీపధూప నైవేద్యం అందిస్తుంది కేవలం బిఆర్‌ఎస్ ప్రభుత్వమని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి మంగమ్మరాంచంద్రం, సర్పంచ్ మంజులశ్రీరామ్, కొండపాక బిఆర్‌ఎస్ అధ్యక్షుడు నూనె కుమార్‌యాదవ్, ఎంపిటిసి నరేందర్, ఉపసర్పంచ్ మహేష్, అర్చకులు, నాయకులు రామరాజు, చీకోటి బాల్‌నర్సయ్య, భక్తులు పాల్గొన్నారు.

## ఆయిల్‌ఫామ్ పంటల పరిశీలన

**జగదేవ్‌పూర్, జనవరి 28 (ప్రభాతవార్త):** జగదేవ్‌పూర్ మండలకేంద్రంలో రైతు కొత్త శ్రీనివాస్‌రెడ్డి సాగు చేస్తున్న ఆరు ఎకరాల ఆయిల్‌ఫామ్ పంటను శనివారం మండల వ్యవసాయాధికారి వసంతరావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయిల్‌ఫామ్ పంట సాగుతో రైతులకు అధిక లాభాలు వస్తాయని, సాంప్రదాయ నూనెగింజల పంటల సాగుకన్నా ఆయిల్‌ఫామ్ పంట సాగు నాలుగు నుండి 5 రెట్ల లాభాలు అధికంగా వస్తాయని, మొక్క నాటిన నాలుగు సంవత్సరాల నుండి 30 సంవత్సరాల వరకు నిరంతర దిగుబడి రైతులు పొందవచ్చని తెలిపారు. అందువల్ల మండలంలోని ఎక్కువ మంది రైతులు ఆయిల్‌ఫామ్ పంట సాగుకు మొగ్గు చూపాలని అన్నారు. ఆయిల్‌ఫామ్ పంట సాగుతో కూలీల కొరత ఉండదని, ఎక్కువ పెట్టుబడి ఉండదని వెల్లడించారు. ఆయిల్‌ఫెడ్ ఫీల్డ్ ఆఫీసర్ విజయ్ పాల్గొన్నారు.

### విద్యార్థులకు కొత్త లెర్నింగ్ అనుభవాలు అందించడమే లక్ష్యం

**నాగారం జనవరి28,ప్రభాతవార్త :** అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న ఆన్‌లైన్ లెర్నింగ్ ప్లాట్‌ఫారాలలో ఒకటైన ప్రిప్‌ల్యాడర్ డ్రీమ్ టీమ్ నెక్ట్స్ ఎడిషన్ మరియు మెరుగైన పరీక్షల సన్నాహక పరికరం క్యూబ్యాంక్ నెక్ట్స్ ఎడిషన్‌ను ప్రకటించింది.డ్రీమ్ టీమ్ నెక్ట్స్ ఎడిషన్‌లో వివిధ వైద్య నిపుణుల అగ్రగామి బోధన సిబ్బంది ఉండగా, పరీక్షలకు సిద్ధమవుతున్న వారికి కొత్త లెర్నింగ్ అనుభవాలను రూపొందిస్తోంది. క్యూబ్యాంక్ నెక్ట్స్ ఎడిషన్‌ను పలు జాగ్రత్తలు తీసుకుని రూపొందించిన సన్నాహకాల టూల్ కాగా,అది లెర్నర్లకు వారి సన్నాహకాలకు నెక్ట్స్ మోడల్ ద్వారా విజయానికి చేరువగా తీసుకువెళ్లే చర్యలను ఆవిష్కరించేందుకు మద్దతు ఇస్తుంది.డ్రీమ్ టీమ్ నెక్ట్స్ మరియు క్యూబ్యాంక్ నెక్ట్స్ ద్వారా ప్రిప్‌ల్యాడర్ మెడికల్ పీజీ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు నేషన్ ఎగ్జిట్ టెక్ట్స్ సిలబస్‌ను అనుగుణంగా ఉంటుంది.

## ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాబోధన

**..మేడ్చల్ జిల్లా కలెక్టర్ హరీశ్**



యాప్రాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవంలో పాల్గొని జ్యోతిని వెలిగించిన మేడ్చల్ జిల్లా కలెక్టర్ హరీశ్,పాల్గొన్న డిఇఓ విజయకుమారి,తదితరులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి జనవరి 28, ప్రభాతవార్త** ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాబోధన జరుగుతుందని, అన్ని సౌకర్యాల కల్పనతో పాటు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు విద్యాబోధనకు కృషి చేస్తున్నారని మేడ్చల్ జిల్లా కలెక్టర్ హరీశ్ పేర్కొన్నారు. శనివారం సాయంత్రం మేడ్చల్ జిల్లా పరిధిలోని యాప్రాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవంకు ముఖ్య అథితిగా జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన చేసి వార్షికోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగ కలెక్టర్ హరీశ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల పట్ల ప్రత్యేక శ్రద్ధను చూపుతుందన్నారు. పాఠశాలల్లో నాణ్యతగల విద్యాబోధన, మౌళిక సదుపాయాలు,సౌకర్యాలను పెంచిందన్నారు. విద్యార్థులు ఉన్నత చదువులు చదివి శాస్త్రవేత్తలుగ, ఇంజనీర్లు,కలెక్టర్లు, ఎస్పీలుగ, ఉన్నత పదవుల్లో రాణించాలని కలెక్టర్ హరీశ్ సూచించారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను, ప్రదర్శనలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఇఓ విజయకుమారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాద్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

## స్వర్గీయ కామిడి వీరారెడ్డికి నివాళులు



మూడుచింతలపల్లిలో కామిడి వీరారెడ్డి వర్దంతి సందర్భంగ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన ఎంపిపి వి.హారికమురళీగౌడ్, పాల్గొన్న సర్పంచు జామ్ రవి, పలువురు నాయకులు

**శామీర్‌పేట, జనవరి 28, ప్రభాతవార్త** మూడుచింతలపల్లి మండల కేంద్రంలో చౌరస్తా వద్ద ఉన్న మేడ్చల్ పంచాయతీ సమితి మాజీ అధ్యక్షులు స్వర్గీయ కామిడి వీరారెడ్డి విగ్రహం వద్ద 20వ వర్దంతి సందర్భంగ ఆయన విగ్రహానికి ఎంపిపి వి.హారికమురళీగౌడ్, గ్రామ సర్పంచు జామ్ రవితో పాటు పలువురు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. శనివారం మూడుచింతలపల్లి చౌరస్తా వద్ద కె.వీరారెడ్డి వర్దంతి కార్యక్రమంలో వారితో పాటు పలువురు నాయకులు పాల్గొని నివాళులు అర్పించి ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి నాగరాజు, పలువురు సర్పంచులు, మాజీ సర్పంచులు, నాయకులు కె.మధుసూదన్‌రెడ్డి, వంగ లక్ష్మారెడ్డి, గ్రామ ఉపసర్పంచు,వార్డుసభ్యులు, పలువురు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

### కేశవరంలో శ్రీబాలాజీ వేంకటేశ్వరస్వామి కళాశాల వార్షికోత్సవం



కేశవరంలో కళాశాల ప్రాంగణంలో గల కె.వీరారెడ్డి విగ్రహంకు పలువురు పూలమాలలు నివాళులు అర్పించిన దృశ్యం

**శామీర్‌పేట, జనవరి 28, ప్రభాతవార్త** కేశవరంలోని శ్రీబాలాజీ వేంకటేశ్వరస్వామి కళాశాల వార్షికోత్సవం శనివారం జరిగింది. మూడుచింతలపల్లి మండలంలోని కేశవరంలోని ఆ కళాశాల వ్యవస్థాపకులు, స్వర్గీయ కామిడి వీరారెడ్డి విగ్రహంకు ముందుగా పూలమాలలు వేసి పలువురు నాయకులు నివాళులు అర్పించారు. ఆ తరువాత కళాశాల వార్షికోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. గ్రామీణ ప్రాంత పిల్లలకు ఉన్నత విద్యను అందించటానికి కామిడి వీరారెడ్డి కళాశాలను స్థాపించారని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మూడుచింతలపల్లి మండల జడ్పీటిసి ఎస్. హరివర్దన్‌రెడ్డి, అల్వాల్ కార్పోరేటర్ శాంతిశ్రీనివాస్‌రెడ్డి, డిసిఎంఎస్ వైస్ చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి, మండల వైస్‌ఎంపిపి ఎం.శ్రీనివా స్‌రెడ్డి, సొసైటీ మాజీ చైర్మన్ వంగ పెంటారెడ్డి, కళాశాల అధ్యక్షులు రామిడి రాంరెడ్డి, మాజీ అధ్యక్షులు కె.మధుసూదన్‌రెడ్డి, కోశాధికారి చందా నాగభూషణం, కార్యదర్శి కె.రాజయ్య, నాయకులు వంగ లక్ష్మారెడ్డి, సభ్యులు,కళాశాల ప్రిన్సిపల్,అధ్యాపకులు,విద్యార్థులు, పాల్గొన్నారు.

### సాలోజిపల్లిలో పోలీసుల కార్డన్ సర్చ్

**టేక్మాల్ జనవరి,28 ప్రభాతవార్త:** టేక్మాల్ మండల పరిధిలోని సాలోజిపల్లి గ్రామంలో శనివారం ఉదయం సుమారు వంద మంది పోలీసులతో కార్డన్ సర్చ్ కార్యక్రమంలో నిర్వహించారు. మెదక్ ఎస్పీ రోహిణి ప్రియదర్శిని ఆదేశాల మేరకు అల్లాదుర్గం సిఐ జార్జ్ ఆధ్వర్యంలో పోలీస్ బెటాలియన్‌తో కార్డెన్ సర్చ్ నిర్వహించారు. 4 ఎస్సైలు, 43 మంది పోలీసులలతో కలిసి కార్డన్ సర్చ్ నిర్వహించారు. ఉదయం 6 నుండి 9 గంటల వరకు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.దీంతో గ్రామంలో హల్‌హల్‌గా మారింది. అనంతరం ఈ సందర్భంగా అల్లాదుర్గం సిఐ జార్జ్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు పెట్టుకోవాలని ఆయన సూచించారు.

**PUBLIC NOTICE**

The general public are hereby informed that my client **Smt. METHUKUPALY RADHIKA W/o SRINIVAS REDDY,** R/o H.No.3-10-54, Gokhale Nagar, Ramanthapur, Hyderabad-500013, She Has lost the Original Link Sale Deed Document bearing No. 6522/1988. Regd. S.R.O Uppal. On 21/01/2023 at about 12.30 P.M While Travelling from Uppal to Ghatkesar and to that effect she has also lodged a complaint with Police Ghatkesar, therefore I request the founder of the said document to return the same to my client, and she would be suitably rewarded.

**PRASHOBH KUMAR K**
**Advocate**
#4-6, EWS Colony, Ghatkesar, Medchal Dist.
**Cell: 9246969393**
29-01-2023

## సన్నబువ్వతినుండ్రీ...సక్కగా సదువుండ్రి

**-విద్యార్థులకు సూచించిన సర్పంచ్**



హైస్కూల్‌లో మధ్యాహ్న భోజనంలో విద్యార్థులతో మాట్లాడుతున్న సర్పంచ్ వెంకట్ రెడ్డి.

**నందిగామ జనవరి28,ప్రభాతవార్త :**

సన్నబువ్వతిని..సక్కగా చదవాలని నందిగామ సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డి విద్యార్థులకు హితబోధ చేశారు.శనివారం నందిగామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వడ్డించే మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు.ప్రతి రోజు వడ్డించే మేనుపై ఆయాలను ఆరాతీశారు. అనంతరం పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థుల ప్రగతిపై ఉపాధ్యాయులతో కాసేపు ముచ్చటించారు.విద్యార్థులు చెడు వ్యసనాలు బారిన పడకుండా విలువలతో కూడిన బోధన చేయాలని సూచించారు.విద్యార్థులకు యూనిఫాం విషయంలో ఇబ్బందులోస్తే స్వంత ఖర్చుల వెచ్చించి సమకూరుస్తామన్నారు.పదవ తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి ఉత్తీర్ణత పెంచి పాఠశాలకు ఊరికి వన్నెతెచ్చేలా తీర్చిదిద్దాలన్నారు.సర్పంచ్ వెంట ఉప సర్పంచ్ మెక్కొండ కుమార్ గౌడ్,మాజీ విద్యాకమిటీ చైర్మన్ తుప్పుడు కిష్టయ్య,బిఆర్ఎస్ సీనియర్ నేత బాల్ రెడ్డి,శివ్వగల్ల జంగయ్య,కోర్న గోపాల్,ఎర్రగారి నరేష్,తదితరులున్నారు.

## పురాతన శివాలయం నిర్మాణానికి విరాళం

**తలకొండపల్లి జనవరి28,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పరిధిలోని చుక్కాపూర్ గ్రామ పంచాయతీలోని పురాతన శివాలయం శ్రీరామలింగేశ్వర స్వామి గుడి నిర్మాణానికి తన వంతు సాయంగా దేశం వెంకట్ రెడ్డి రూ.5116లను వార్డు మెంబర్ శ్రీనుకు అందజేశారు.ఈ కార్యక్రమంలో రైతు గ్రామ కమిటీ అధ్యక్షుడు గుమ్మకొండ మల్ రెడ్డి, వార్డు మెంబర్ కావ్య భీష్మ చారి,దేశం అశోక్ రెడ్డి,పర్వతరెడ్డి, శ్రీధర్ రెడ్డి,రంగారెడ్డి దేశం కరుణాకర్ రెడ్డి,మాధవ చారి,పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**తలకొండపల్లి జనవరి28,ప్రభాతవార్త :**

తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామానికి చెందిన పురం శంకరయ్య మృతి చెందాడు.విషయం తెలుసుకున్న సర్పంచ్ సంగీత శ్రీనివాస్ యాదవ్ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ 3వేల రూపాయలను ఆర్థిక సహాయంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు యాదయ్య,పెంటయ్య గౌడ్, రవి,యాదగిరి,జంగయ్య,సాయి,తదితరులు పాల్గొన్నారు.

**ఉప్పల ట్రస్ట్ ఆధ్వర్యంలో :** మండల పరిధిలోని వెల్జాల్ గ్రామానికి చెందిన శంకరయ్య చనిపోవడంతో ఉప సర్పంచ్ అజీజ్ ద్వారా విషయం తెలుసుకున్న జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ మృతుడి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తు తన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మృతుడి కుటుంబానికి ఉప సర్పంచ్ అజీజ్ ,వద్దే రాజు చేతులు మీదుగా 3వేల రూపాయలను ఆర్థిక సాయంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అజీజ్,యువ నాయకుడు వద్దే రాజు, ఎల్.మల్లేష్,ఎం.చెన్నయ్య,ఎల్.బాలయ్య,జంగయ్య,చెన్నయ్య,రాములు,శ్రీరాములు,రాజు,తదితరులు పాల్గొన్నారు.

## సిఎం సహాయనిధి పేదలకు వరం



**తలకొండపల్లి జనవరి28,ప్రభాతవార్త :**

సిఎం సహాయనిధి పేదలకు వరంగా మారిందని ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు.శనివారం తలకొండపల్లి మండల పరిధిలోని ఖానాపూర్‌కి చెందిన పి చంద్రకళకు మంజూరైన 12వేల సిఎం సహాయనిధి చెక్కు ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ రెడ్డి అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికి సిఎం సహాయనిధి పథకం ఎంతో ఉపయోగపడుతుందని ఆపదలో ఉన్నవారు తప్పకుండా సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## ఎబివిపిపై అసత్యపు ప్రచారం తగదు



విలేకరులతో మాట్లాడుతున్న ఏబివిపి నాయకులు

**ఆమనగల్లు, జనవరి28, ప్రభాతవార్త:**

ఆమనగల్లు ఏబివిపిపై ట్రస్మ చేసిన అసత్యపు ప్రచారం తగదని ఏబివిపి రాష్ట్ర వర్కింగ్ కమిటీ మెంబర్ కందడి శ్రీరామ్ అన్నారు. నిరంతరం విద్యారంగ సమస్యలపై అలుపెరిగని చరిత్ర ఏబివిపికి ఉందని ఆయన పేర్కొన్నారు. ఆమనగల్లు పట్టణంలో శనివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఏబివిపిపై ట్రస్మ చేసిన ఆరోపణలను స్థానిక నగర కార్యదర్శి పురుగుల శివ, విభాగ్ ఖేల్ ఇంచార్జీ లండం మల్లేశ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోరటి భరత్‌లతో కలిసి ఖండించారు. శని, ఆదివారం రోజులలో పరీక్షలు నిర్వహించాలని ప్రభుత్వం సూచించిందని కొన్ని పాఠశాలలు తరగతులు నిర్వహించడంతో ఏబివిపి అడ్డుకుందన్నారు. విద్యారంగ సమస్యలపై పోరాడుతున్న ఏబివిపిపై బురద జల్లే ప్రయత్నం చేయడం వారికి సరికాదన్నారు. కార్యక్రమంలో ముక్తాల సాయి, తరుణ్, శంకర్, శివచారి, శివ, పవన్ పాల్గొన్నారు.

## ఆమనగల్లులో ఈటల సందడి

**ఆమనగల్లు, జనవరి28, ప్రభాతవార్త:** బిజెపి జాతీయ నాయకుడు, హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ శనివారం ఆమనగల్లులో సందడి చేశారు. డిండి పట్టణానికి బయలుదేరుతూ ఆమనగల్లులో పార్టీ క్యాడర్‌ను కలుసుకున్నారు. జాతీయ ఓబిసి మాజీ సభ్యుడు టి. ఆచారి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కండె హరిప్రసాద్‌ల నేతృత్వంలో మండల, మున్సిపాలిటీకి చెందిన నాయకులు రాంపాల్‌నాయక్, భీమనపల్లి దుర్గయ్య, లక్ష్మణరావు, చెక్కాల లక్ష్మణ్, గోరటి నర్సింహ్మా, చెన్నకేశవులు, దుద్దు కృష్ణయాదవ్, విక్రమ్‌రెడ్డి, బైకని శ్రీశైలంయాదవ్, శ్రీకాంత్‌సింగ్, మేడిశెట్టి శ్రీధర్, కండెసాయి, లండం మల్లేశ్, గోరటి భరత్, జెజ్జాయిల ఆనంద్‌కుమార్, జెనిగల గిరియాదవ్, బండ కృష్ణయాదవ్‌లు హైదరాబాద్-శ్రీశైలం జాతీయ రహదారిపై ఈటలకు ఘన స్వాగతం పలికారు. తన వాహనం నుండి క్రిందికి దిగిన ఈటల కార్యకర్తలు శాలువాలతో సత్కరించారు. అనంతరం వారికి పోటో ఫోజులు ఇస్తూ సందడి చేశారు.



ఆమనగల్లులో ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌ను సన్మానిస్తున్న మున్సిపాలిటీ చైర్మన్ రాంపాల్‌నాయక్

# మల్కాపూర్ సర్పంచ్ శేరి శివారెడ్డిపై కేసు నమోదు

**-పట్టాభూమిలోంచి దౌర్జన్యంగా రోడ్డు వేస్తున్న వైనం**

**-మహిళలపై దాడి చేసిన సర్పంచ్ శివారెడ్డిపై చర్యలు తీసుకోవాలి**

**చేవెళ్ల జనవరి 28,ప్రభాతవార్త**

పట్టాభూమిలో నుండి దౌర్జన్యంగా రోడ్డు వేయడమే కాకుండా అడ్డువచ్చిన పట్టదారులపై దాడిచేసిన మల్కాపూర్ సర్పంచ్ శేరి శివారెడ్డిపై కేసు నమోదు చేశామని చేవెళ్ల సిఐ వెంకటేశ్వర్ రావు తెలిపారు. చేవెళ్ల సిఐ వెంకటేశ్వరరావు కథనం ప్రకారం వివరాలు మల్కాపూర్ గ్రామానికి చేందిన చాకలి వాణికి చేందిన పట్టభూమిలోని ఏలాంటి అనుమతి లేకుండా మల్కాపూర్ సర్పంచ్ శేరి శివారెడ్డి తన అనుచరులతో బలంతంగా తమపై దాడిచేసి రోడ్డు వేస్తున్నాడని,అడ్డువెళ్ళిన తమపై దాడి చేసి చేయడమే కాకుండా తీవ్రంగా కొట్టారని పిర్యాదు చేశారని తెలిపారు.ఈ నెల 24వ తేదిన ఉదయం 9.30గంటలకు దాడి జరిగిందని పిర్యాదుచేశారని తెలిపారు. పిర్యాదును స్వీకరించి విచారాణ చేసి ఈ నెల 26వ తేదిన 324,ఆర్ డబ్ల్యు 34 ఐపిసి సెక్షన్ కింది కేసు నమోదు చేశామని తెలిపారు.మల్కాపూర్ సర్పంచ్ శేరి శివారెడ్డి తన సొంత ఫాంహౌజ్ కోసం రోడ్డ వెసుకోవడానికి పక్కన గల పట్టభూములను బలవంతంగా గుంజుకుంటున్నారని బాదితురాలు చాకలి వాణి ఆరోపించారు.సర్పంచ్ అనుచరులతో కలిసి మహిళలను చూడకుండా కొట్టడంతో పాటు తమ వాహనాలను పూర్తిగా ధ్వంసం చేశారని తెలిపారు.ప్రజా సేవ చేయాల్సి న గ్రామ సర్పంచ్ ద్రౌజన్యం



మహిళలపై దాడి చేస్తున్న మల్కాపూర్ సర్పంచ్ శేరి శివారెడ్డి అనుచరులు

చేస్తున్నాడని, ద్రౌజన్యాలకు పాల్పదుతున్న మల్కాపూర్ సర్పంచ్ శేరి శివారెడ్డిపై తగు చర్యలు తీసుకోవాలని కోరారు. చేవెళ్ల ఏమ్మెల్యే కాలే యాదయ్యకు ముఖ్యఅనుచరుడినంటూ అయన అండదండలతో రోజు రోజుకు మల్కాపూర్ సర్పంచ్ శేరి శివారెడ్డి ద్రౌజన్యాలు గ్రామంలో పెరుగిపోతున్నాయని ఆరోపించారు.పోలీసులకు పిర్యాదు చేస్తే ఎమైతది ప్రభుత్వమే మాదంటూ మరింతగా భూతులు తిడుతున్నాడని ఆరోపించారు.తమపై దాడి చేసిన మల్కాపూర్ సర్పంచ్ శేరి శివారెడ్డిపై తగిన చర్యలు తీసుకోకుంటే పెద్ద ఎత్తున అందోళన చేస్తామన్నారు.

# కన్నుల పండువగా లక్ష్మీ చెన్నకేశవ స్వామి కల్యాణోత్సవం



**తలకొండపల్లి జనవరి28,ప్రభాతవార్త :**

తలకొండపల్లి మండల పరిధిలోని చుక్కాపూర్ గ్రామంలో శనివారం శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి కళ్యాణం కన్నుల పండుగ జరిగింది.గ్రామ ఏమి రెడ్డి ప్రియాంక-పాండు రంగారెడ్డి దంపతులు కళ్యాణంలో కూర్చుని వేద పండితులచే కన్నుల పండుగ కళ్యాణం వైభోవపేతంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ రెడ్డి ,ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తలకొండపల్లి జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ ,ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి,ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి,వైఎస్ఆర్‌సిపి నాయకులు చీమర్ల అర్జున్ రెడ్డి,బిల్లకంటి శ్యాంసుందర్ గుప్తా,స్థానిక సర్పంచ్ దాసరి కిష్టమ్మ తదితరులు ముఖ్యఅతిథులుగా పాల్గొని శ్రీ లక్ష్మిచెన్నకేశవస్వామి కళ్యాణం ఘనంగా నిర్వహించారు.

**వంటశాలకు దాతల సహకారం**

దేవాలయాల ప్రాంగణంలో నూతనంగా నిర్మిస్తున్న వంటశాలకు ఎమిరెడ్డి పాండురంగారెడ్డి ,ఎమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ,ఎమిరెడ్డి రంగారెడ్డి,ఒక్కొక్కరు లక్ష రూపాయల చొప్పున వంటశాల నిర్మాణానికి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జక్కు శ్రీనివాస్ రెడ్డి,సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు గోపాల్ నాయక్,పట్టాభిరామ శర్మ,బుచ్చిరెడ్డి,తలకొండపల్లి సర్పంచ్ గ్రామస్తులు రెడ్ మోని మల్లేష్,కోడిగంటి నరసింహ,వెంకటయ్య, ఆనంద్,రాములు,ఇటిక్యాల భాస్కర్ రెడ్డి,తిరుపతి రెడ్డి,ఏమి రెడ్డి,మల్లారెడ్డి, జంగారెడ్డి,కాలూరి నరసింహ,ఆలయ భక్త బృందం,అధిక సంఖ్యలో భక్తులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అంబులెన్స్ సేవలతో అందరిని ఆకట్టుకుంటున్న గౌతమ్ రెడ్డి

**-గౌతమ్ రెడ్డిని సన్మానించిన సిఐ లక్ష్మిరెడ్డి**

**మొయినాబాద్, జనవరి 28, ప్రభాతవార్త :**

సమయం ఏదైనా ఏ రాత్రి అయినా, అంబులెన్స్ సేవలల్లో ముందుండి ఎంతో మంది యాక్సిడెంట్‌తో అభాగ్యులుగా రోడ్డు పై పడి ఉంటే, వెంటనే తన అంబులెన్స్‌తో వచ్చి ఆసుపత్రికి తరలిస్తు, రోడ్డు పై మరణించిన వారి యొక్క మృతదేహాలను పోస్టుమార్టంకు తరలించడం ముందుండి సేవలు అందిస్తు, అందరి మణనులు పోందుతున్న, యాలాల గౌతమ్ రెడ్డి, మొయినాబాద్ మండలంలోని సురంగల్ గ్రామానికి చెందిన యాలాల గౌతమ్ రెడ్డి యొక్క సేవలను గూర్తించి మొయినాబాద్ మండల సిఐ లక్ష్మిరెడ్డి పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఆయనను సన్మానించారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ మానవతాదృక్పదంతో ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికి సేవలు అందిచాలని సంకల్పించుకోని పనిచేస్తున్న గౌతమ్‌రెడ్డిని చూస్తే ఎంతో సంతోషంగా ఉందన్నారు, ప్రాణాలను సైతం లెక్క చేయకుండా, ఈ రాత్రి అయితే ఆరాత్రి సమాజం పట్ల బాధ్యతో చేస్తున్నందుకు ప్రతి ఒక్కరు గౌరవించాల్సిందేనని అన్నారు, అనంతరం గౌతమ్ రెడ్డి మాట్లాడుతూ ఎంతో మంది క్షతగాత్రులుగా రోడ్డు పై పడి ఉన్న



వారిని నేను సమయాని వచ్చి ఆసుపత్రికి తీసుకేళ్లడం ద్వార వారు చికిత్స తరువాత ప్రాణాలకు ప్రమాదం లేదని తెలిస్తే మనసుకు ఎంతో సంతోషాన్ని ఇస్తుందని, ఆపదలో ఉన్న వారి ప్రాణాలను రక్షించడం కంటే అంతకు మించిన సేవ ఇంకాఏముంటుందని అన్నారు, నా యొక్క సేవలను గుర్తించి సన్మానించిన సిఐ లక్ష్మిరెడ్డి, కి మరియు పోలీస్ వారికి ప్రత్యేకంగా దన్యవాదాలు తెలియజేశారు.

## చిన్నారులను అన్ని విధాలుగా ఆదుకోవాలి



పిల్లలకు స్టీల్ బౌల్స్ అందజేస్తున్న కౌన్సిలర్

**కొత్తూర్, జనవరి 28, ప్రభాతవార్త :**

చిన్నారులను అన్ని విధాలుగా ఆదుకోవాలని కౌన్సిలర్ వీరమోని హేమదేవేందర్ ముదిరాజ్ తెలిపారు. కొత్తూర్ పురపాలక పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం వీరమోని దేవేందర్‌ముదిరాజ్ తన సొంత ఖర్చులతో సుమారు 60మంది పిల్లలకు స్టీల్ బౌల్స్ అందజేశారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో ఉండే చిన్నారులు అందరూ కూడా సుమారు మూడు సంవత్సరాలలోపు మాత్రమే ఉంటారు. అలాంటి పిల్లలను అంగన్‌వాడీ టీచర్లు ఎంత శ్రద్దగా వాళ్లను చూసుకుంటూ వారి యొక్క జీవనశైలిని మార్చడానికి ఎంతో ప్రయత్నిస్తారు. మనమందరం కూడా చిన్నారులకు కావల్సిన సదుపాయాలు కల్పించడానికి ప్రతి ఒక్కరు చేయూతనివ్వడానికి సహకరించాలని పిలుపునిచ్చారు. పసిపిల్లలకు ప్రతిరోజు ఉదయం 10గంటలకు ప్రభుత్వం అందజేసే పోషక పదార్థాలు గుడ్డును అందజేస్తారు. పసిపిసల్లలు రకరకాలుగా ఆటలు ఆడుకుంటూ భూమిపైన కనిపించని క్రిములను తాకుతూ ఉంటారని, అంగన్‌వాడీ టీచర్లు అందజేసే కోడిగుడ్డును చిన్నారులు అదే చేతుల ద్వారా పట్టుకోవడం వల్ల రోగాలబారిన పడే అవకాశం ఉన్నందున వారికి తన సహాయంగా సొంత ఖర్చులతో సుమారు 60మంది చిన్నారులకు స్టీల్ బోల్స్‌లను అందజేయడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో మంగలి శ్రీను, నరసింహాముదిరాజ్, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు ఉన్నారు.

## అమ్మవారి దేవాలయ నిర్మాణానికి ఎంపిపి సాయం



ఆర్థిక సాయం చేస్తున్న ఎంపీపీ

**కొత్తూర్, జనవరి 28, ప్రభాతవార్త :**

దైవజ్ఞ లేనిది చీమ కూడా కుట్టదని పురాణాలో తెలుసుకుంటున్నాము. అలాంటి దైవ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కొత్తూర్ మండలం ఎంపీపీ మధుసూదన్ తెలిపారు. వెంకమ్మగూడలో నిర్మిస్తున్న పోచమ్మ, మైసమ్మ గ్రామ దేవతల దేవాలయ నిర్మాణానికి తనవంతు సహాయంగా రూ.51,116 విరాళం అందజేసి భక్తిని చాటుకున్నారు. అనంతరం ఎంపీపీ మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ.... గ్రామదేవతలు గ్రామానికి రక్షకవచంలా ఉండి గ్రామ ప్రజలు దుష్టశక్తుల బారిన పడకుండా కంటికి రెప్పలా గ్రామదేవతలు కాపాడుకుంటారన్నారు. గ్రామ దేవతలు ప్రజలకు రక్షణగా ఉండి చల్లని చూపు గ్రామ ప్రజలపై ఉండాలని గ్రామ ప్రజలు అంత గ్రామదేవతల ఆశీర్వాదంతో సుఖసంతోషాలతో ఉండాలన్నారు. అమ్మవార్లను వేడుకున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో కొత్తూర్ వైస్ ఎంపీపీ శోభ లింగంనాయక్, మాజీ ఎంపీటీసీ మోడీదర్శన్, వెంకమ్మగూడ గ్రామస్థులు తదితరుల ఉన్నారు.

## జ్ఞాన సరస్వతి దేవాలయంలో ఘనంగా రథసప్తమి వేడుకలు



విద్యార్థులకు ఉపదేశిస్తున్న ఉపన్యాసకులు పుప్పల ప్రసాద్

**యాచారం, జనవరి 28 ప్రభాతవార్త**

మండల పరిధిలోని నంది వనపర్తి గ్రామంలోని జ్ఞాన సరస్వతి దేవాలయంలో శనివారం రథసప్తమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సంపూర్ణ వికాసాన్ని కాంక్షిస్తూ శ్రీ మాతంగి చండీసహిత రుద్రహోమం నిర్వహించారు. ఈ హోమంలో సుమారు 285 మంది పదవ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం ఆనవాయితీని కాంక్షిస్తూ విద్యార్థుల వికాసం కోసం సంకల్ప భవన్‌పైన ఆలయ ఫౌండర్ శ్రీమాన్ సదా వెంకట్‌రెడ్డి ధ్వజావిష్కరణ చేశారు. అనంతరం సంకల్ప భవన్‌లో 10వ తరగతి విద్యార్థులకు పుప్పల ప్రసాద్, సామాజిక సమరసత తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ తన సందేశాన్ని అందించారు. పెద్దలను గౌరవించాలని, వ్యవస్థ కోసం వ్యక్తులు నిలబడాలని, వ్యవస్థ నిర్మాణం దేశానికి అవసరమన్నారు. దేశానికి వనరులు విద్యార్థులు అనా న్నరు. ప్రతి విద్యార్థి లక్ష్యం నిర్దేశించుకుని ఆ లక్ష్యం కోసం అంబేద్కర్, అబ్దుల్ కలాం, స్వామి వివేకానం, శ్రీనివాసరామానుజన్‌ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. మనం ఉన్నతంగా ఎదగడానికి మనకు ప్రపంచం కావాలని, మనం ఎదిగిన తరువాత ప్రపంచానికి మనం కావాలన్నారు. అందుకే ప్రపంచం మన కోసం ఎదురు చూసేలా మనం ఎదగాలన్నారు. అనంతరం హోమంలో పాల్గొన్న విద్యార్థులకు పరీక్షా ప్యాడ్‌లు, పెన్నులు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సమన్వయ మండలి సభ్యులు రాఘవేంద్ర, జలంధర్, శివకుమార్, నిఖిల్, వెంకట్‌రెడ్డి, అంజయ్య, రామనాథం, మాతృమండలి సభ్యులు రుద్రమ్మ, దీపికరాణి తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఓపెన్ వర్సిటీకి న్యాక్ గుర్తింపు సాధించడంలో విద్యార్థులు భాగస్వామ్యం కావాలి

**-అభ్యాసక సహాయ కేంద్ర కోఆర్డినేటర్ డా॥ జి.నాగోజి**

**ఇబ్రహీంపట్నం, జనవరి 28,ప్రభాతవార్త:**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ వర్సిటి న్యాక్ గుర్తింపు సాదించడంలో విద్యార్థులు భగస్వామ్యం కావాలని అభ్యసక సహాయ కేంద్ర కోఆర్డినేటర్ డా॥ జి.నాగోజి శనివారం విడుదల చేసి పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. విద్యార్థులకు న్యాక్ నుంచి ఇరవై ప్రశ్నలతో కూడిన ఈమెయిల్స్ వస్తున్నాయని,విద్యార్థులు రెండు రోజులకు ఒకసారి తమ ఈ-మెయిల్ చూసుకోవాలని కోరారు.న్యాక్ గుర్తింపునకు యూనివర్సిటి విద్యార్థులకు అందించే సేవలకు అభిప్రాయాలు తెలుసుకోవడానికి న్యాక్ ప్రశ్నలని ఈ-మెయిల్ ద్వార పంపుతుందని,ఈమెయిల్ అందుకున్న విద్యార్థులు తగిన జవాబులు గుర్తించి తిరిగి పంపాలని సూచించారు.విద్యార్థులకు ఎటువంటి అనుమానాలు ఉన్నా అభ్యసక కేంద్రాన్ని సంప్రదించాలని ఆయన కోరారు.న్యాక్ విడతలవారిగా మెయిల్స్ పంపుతోందని విద్యార్థులు క్రమం తప్పకుండా చూసుకోవాలని చెప్పారు.

## బుగ్గోని గూడలో ముస్తాబవుతున్న శివాలయం

**- 30 నుండి 1 వరకు వేడుకలు**

**-విగ్రహ ప్రతిష్ట వేడుకలకు అందరూ ఆహ్వానితులే**



బుగ్గోనిగూడలో కొత్తగా నిర్మించిన శివాలయం ముస్తాబవుతున్న దృశ్యం ఆలయ ప్రాంగణంలో రంగులతో అలకరించిన హనుమంతుని విగ్రహం

**నందిగామ జనవరి28,ప్రభాతవార్త :**

నందిగామ మండలంలోని బుగ్గోనిగూడ భక్తబృందం మరియు గ్రామస్తుల ఆధ్వర్యంలో ఈ నెల 30 నుండి ఫిబ్రవరి 1వరకు వేదబ్రాహ్మణుల మంత్రోచ్చరణల మధ్య మూడు రోజుల పాటు జరిగే శివాలయం విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి అత్యధిక సంఖ్యలో భక్తులు హాజరై విజయవంతం చేయాలని బుగ్గోనిగూడ శివాలయ భక్త బృందం తెలిపారు.ఆహ్లాదకర ప్రదేశంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ కాశీ అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామి దేవాలయ పనులు ముమ్మరం చేశారు. లోక కళ్యానార్థం తలపెట్టిన ఈ వేడుకల్లో గణపతి హోమం,ధ్వజస్తంభం,యంత్ర విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలుంటాయని పేర్కొన్నారు.వేడుకలకు వచ్చే భక్తులకు, నందిగామ మండల నలుమూలల నుండి వచ్చిన భక్త జనానికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.శివాలయ విగ్రహ ప్రతిష్టాపన వేడుకలకు మండలంలోని ఆయా గ్రామాల భక్తులు అత్యధిక సంఖ్యలో హాజరై స్వామివారి కృపాకు పాత్రులు కగలరాని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## ప్రజాసమస్యలను పరిష్కరించండి : ఎంపిపి అనితవిజయ్



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గుర్కా, చిత్రంలో ఎంపిపి అనితవిజయ్, జడ్పిటిసి అనురాధపత్యానాయక్ ఉన్నారు

**ఆమనగల్లు, జనవరి28, ప్రభాతవార్త:**

గ్రామాలలో నెలకొన్న ప్రజాసమస్యలపై అధికారులు దృష్టి సారించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని ఆమనగల్లు ఎంపిపి అనితవిజయ్ అన్నారు. సమస్యలను ప్రజాప్రతినిధులు అధికారుల దృష్టికి తీసుకువచ్చి ప్రజల కష్టాలను తీర్చాలని పిలుపునిచ్చారు. ఎంపిపి అనితవిజయ్ అధ్యక్షతన ఆమనగల్లు మండల సర్వ సభ్య సమావేశం శనివారం ఉదయం సమావేశం హాలులో జరిగింది. కల్వకుర్తి ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్, వైస్ ఎంపిపి జక్కు అనంతరెడ్డి, జడ్పిటిసి అనురాధపత్యానాయక్, మార్కెట్ కమిటీ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్‌రెడ్డి, అధికారులు తహశీల్దార్ జ్యోతి, ఎంపిడిఓ ఫారూఖ్‌హుస్సేన్ ముఖ్య అతిథులుగా హాజరైనారు. ఎంపిటీసిలు దోనాదుల కుమార్, సరితపంతునాయక్, నిట్ట మంగమ్మ నారాయణమ్మలతోపాటు సర్పంచులు సోనశ్రీనునాయక్, పబ్బతి శ్రీనునాయక్, లచ్చిరాం, బల్‌రాం, లక్ష్మణ్, మంజులయాదయ్య, మల్లమ్మయాదయ్యలు హాజరైనారు. ప్రభుత్వ శాఖల పనితీరును సమీక్షిస్తూ ప్రజా సమస్యలపై చర్చించారు. కాగా మండల పరిషత్ సమావేశం ఆరంభంలోనే కల్వకుర్తి ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్ సభను ఉద్దేశించి ప్రసంగించారు. ఆమనగల్లు మండలంతోపాటు నియోజకవర్గ అభివృద్ధి నిధుల గురించి వివరించి వెళ్లిపోయారు.

## దివ్యాంగులకు ట్రై సైకిల్స్ పంపిణి



ట్రైసెకిల్స్ అందజేస్తున్న ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్

**ఆమనగల్లు, జనవరి28, ప్రభాతవార్త:**

సర్వ్ స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో శనివారం పలువురు దివ్యాంగులకు మూడు చక్రాల సైకిల్స్‌లను కల్వకుర్తి ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్ పంపిణి చేశారు. సాగర్ రింగ్ రోడ్ ప్రాంతానికి చెందిన సర్వ్ వికలాంగుల పునరావస సంస్థ సహకారంతో ఏర్పాటు చేసిన సైకిల్స్, దుప్పట్లు, విద్యార్థులకు నోట్ బుక్స్‌లను ఎంపిపి అనితవిజయ్, జడ్పిటిసి అనురాధపత్యానాయక్, వైస్ ఎంపిపి జక్కు అనంతరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్‌రెడ్డిలతో కలిసి మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఎమ్మెల్యే లబ్దిదారులకు అందజేశా రు.ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దివ్యాంగుల పట్ల ప్రతిఒక్కరూ మానవతా దృక్పథంతో నడుచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సిఐ జాల ఉపేందర్, ఎస్ఐ సుందరయ్య, ఎంపిడిఓ ఫారూఖ్ హుస్సేన్, ఎంపిటిసి దోనా దుల కుమార్, సరితపంతునాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమేశ్‌నాయక్, బిఆర్ఎస్ పార్టీ నేతలు పత్యానాయక్, ఎనుముల రమేశ్, సంస్థ డైరెక్టర్‌లు అనిల్‌కుమార్, ప్రెసిడెంట్ మీనాక్షి, సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

## చెరుకు రాములుకు ఎమ్మెల్సీ నివాళి

**ఆమనగల్లు, జనవరి28, ప్రభాతవార్త:** ఆమనగల్లు పట్టణంలోని ఆదర్శనగర్ కాలనీకి చెందిన చెరుకు రాములు రోడ్డు ప్రమాదంలో కన్నుమూశారు. స్థానిక ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, తలకొండపల్లి జడ్పిటిసి ఉప్పల వెంకటేష్‌తో కలిసి శనివారం రాములు కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ఆయన చిత్ర పటం ఎదుట నివాళులు అర్పించి తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులు కుమారులు చెరుకు యాదగిరి, శ్రీనివాస్‌తోపాటు కుటుంబసభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు.

## ఉరెళ్ల అభివృద్ధికి ఎన్ని నిధులైనా మంజూరు చేస్తా

**-చేవెళ్ల ఎంపిపి మల్గారి విజయలక్ష్మి రమాణారెడ్డి**

**చేవెళ్ల జనవరి 28,ప్రభాతవార్త**

ఉరెళ్ల గ్రామానికి ఎన్ని నిధులైన మంజూరు చేస్తామని చేవెళ్ల ఎంపిపి మల్గారి విజయలక్ష్మి రమాణారెడ్డి అన్నారు. శనివారం చేవెళ్ల మండలం ఉరెళ్ల గ్రామంలో ఇరవై లక్షల రూపాయలతో మంజూరైన సిసి రోడ్డు పనులను వైఎస్ ఎంపిపి శివప్రసాద్, సర్పంచ్ జాంగిర్‌లతో కలిసి శంఖుస్థాపన చేశారు.ఈ సందర్భంగా చేవెళ్ల ఎంపిపి మల్గారి విజయలక్ష్మి రమాణారెడ్డి మాట్లాడుతూ ఉరెళ్ల గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు పాటుపడుతున్నామన్నారు. గ్రామంలో అన్ని కాలనీల్లో సిసి రోడ్డు,మురుగు కాలువలను నిర్మించేందుకు నిధులను అందిస్తున్నామన్నారు.గ్రామంలో అన్ని కాలనీల్లో సిసి రోడ్డులను మంజూరు చేశామన్నారు. గ్రామంలో ఏలాంటి సమస్యలు ఉత్పన్నమైతే తమను సంప్రదించాలన్నారు. గ్రామాల అభివృద్ధికి బిఆర్ఎస్ ప్రభుత్వం పాటుపడుతుందన్నారు. రైతులకు రైతుబందుతో అదుకుంటుందన్నారు. పేద ప్రజలకు అవసరమైన వసతులను కల్పించడం కోసం ప్రభుత్వం పలు పథకాలను ప్రవేశపెడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సభ్యులు,గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గోన్నారు.



ఉరెళ్లలో సిసి రోడ్డు పనులను ప్రారంభిస్తున్న చేవెళ్ల ఎంపిపి మల్గారి విజయలక్ష్మి, వైస్ ఎంపిపి శివప్రసాద్

## విద్యుత్ సిబ్బందికి అందరూ సహకరించాలి

### -క్షేత్ర స్థాయి పరిశీలనలో విద్యుత్ ఎడి రవి కుమార్



రంగాపూర్‌లో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను పరిశీలిస్తున్న ఎడి రవి కుమార్

**నందిగామ జనవరి 28,ప్రభాతవార్త :**
విద్యుత్ సమస్యను పరిష్కరించే క్రమంలో వినియోగదారులు సిబ్బందికి సహకరించాలని విద్యుత్ ఎడి రవి కుమార్ అన్నారు.శనివారం నందిగామ మండలం రంగాపూర్ గ్రామ పరిధిలో క్షేత్రస్థాయి పరిశీలనలో పర్యటించారు.గత కొన్నెళ్లుగా విద్యుత్ సమస్యలతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని విద్యుత్ ఎడి ముందు ఈ ప్రాంత వాసులు గోడు వినిపించారు. గ్రామీణ ప్రాంతాలలో తమ దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరించే దిశగా ఎఈ శ్రీధర్‌తో పాటు విద్యుత్ సిబ్బంది పని చేస్తున్నారని చెప్పారు.వచ్చే వేసవిని దృష్టిలో పెట్టుకొని నాణ్యత లోపించిన వైర్లను తొలగించడమే కాకుండా,రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు.కరెంటు వినియోగదారులు సకాలంలో విద్యుత్ బిల్లులు చెల్లించి విద్యుత్ సిబ్బందికి సహకరించాలని కోరారు.ఎవరైన నిబంధనలను అతిక్రమించి విద్యుత్ చౌర్యానికి పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ పరిశీలనలో ఎడి వెంట సర్పంచ్ ఎనుగొండ రమేష్ గౌడ్,వార్డు సభ్యుడు కల్వకోలు శేఖర్ గౌడ్,నవాబ్ పేట శ్రీనివాస్,తోట మహేందర్,నాగుల మల్లేష్,రైతులు,తదితరులు ఉన్నారు.

## గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట



**పరిగి జనవరి28,ప్రభాతవార్త :**
గ్రామాల అభివృద్ధి బిఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి పేర్కొన్నారు.శనివారం పరిగి మండలం చిట్యాల గ్రామంలో నిర్మిస్తున్న సిసి రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి భూమిపూజ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సిఎం కెసిఆర్ గ్రామాల అభివృద్దే లక్ష్యంగా గ్రామాలల్లో అనేక అభివృద్ధి పనులు చేపడుతున్నారని సిసి రోడ్డు,అండర్ డ్రైనేజీ,గ్రామపంచాయతీ నూతన భవనాలు ,పార్కులు ,నర్స రీలు, అనేక పనులు జరుగుతున్నాయని అన్నారు.రాబోయే రోజుల్లో కూడా బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఖాయమని పేర్కొన్నారు.ఈ ఈ కార్యక్రమంలో ఎంపిపి కరణం అరవింద్ రావు,మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్,జిల్లా సీనియర్ నాయకులు,ప్రవీణ్ రెడ్డి,బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఆర్.ఆంజనేయులు,మండల నాయకులు, పాల్గొన్నారు.

## మండల బిఆర్ఎస్ మాజీ మహిళాధ్యక్షురాలి మృతి

### -కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి



భాధిత కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎంఎల్‌సి

**పెద్దేముల్, జనవరి 28, ప్రభాతవార్త:** పెద్దేముల్ మండల బిఆర్ఎస్‌పార్టీ మాజీ మహిళా అధ్యక్షురాలు ఎర్ర రత్నమ్మ శుక్రవారం మృతిచెందారు. శనివారం పెద్దేముల్ మండల కేంద్రంలోని వారి నివాసానికి ఎంఎల్‌సి పట్నం మహేందర్‌రెడ్డి వెళ్ళి రత్నమ్మ మృతదేహనికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ రత్నమ్మ కుటుంబానికి బిఆర్ఎస్‌పార్టీ తరపున అండగా ఉంటామని భరోసా కల్పించారు.ఎంఎల్‌సి వెంట మండల పార్టీ మాజీ అధ్యక్షుడు డివై నర్సిములు, సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షుడు పి.బలవంతురెడ్డి, కోటపల్లి మార్కెట్ కమిటి మాజీ చైర్‌పర్సన్ బుజ్జమ్మ, మాజీ సర్పంచ్ ఎర్రబాలప్ప, రైతు సమన్వయ కమిటి అధ్యక్షుడు ఇందూరు ప్రకాష్, యువనాయకులు రుద్రారం మహిపాల్‌రెడ్డి, నాయకులు ఆజంఖాన్, కుమ్మరి విఠల్ తదితరులు ఉన్నారు.

## తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ క్యాలెండర్ అవిష్కరణ



తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నూతన క్యాలెండర్‌ను అవిష్కరించిన తహశీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, మండల విద్యాధికారి చంద్రప్ప

**కోట్‌పల్లి జనవరి 28, ప్రభాతవార్త;**
తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ శనివారం బంట్వారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ముందు తహశీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి సూపర్‌డెంట్ సుశీల్‌కుమార్ సిండే మండల విద్యాధికారి చంద్రప్ప గార్ల చేతుల మీదుగా నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా బంట్వారం మండల టీఎస్‌యుటీఎఫ్ మండల అధ్యక్షులు వెంకటేశం,మాట్లాడుతూ. ఉపాధ్యాయుల సమస్యలపై టీఎస్‌యుటీఎఫ్,సంఘం నిరంతరం పోరాటం చేస్తుందని వారు పేర్కో న్నారు, ఈకార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మోడల్ స్కూల్ ఫెడరేషన్ అధ్యక్షుడు బి.కొండయ్య,మండల ఉపాధ్యక్షులు సతీష్‌కుమార్ మండల మహిళా ఉపాధ్యక్షురాలు సునీల,రేణుక,యాదమ్మ, మండల ఆడిట్ కన్వీనర్ సతీష్,ఎంపీడీఓ ఆఫీస్ జూనియర్ అసిస్టెంట్ షఫీ,సర్పంచుల సంఘం అధ్యక్షుడు నర్సిములు,పంచాయతీ కార్యదర్శి స్వప్న, ఉపాధ్యాయులు గోపాలకృష్ణ,రమేష్,రాజేశ్వరి, ఖాజా, సీఆర్పీ నర్సింలు,వెంకట్‌రెడ్డి కంప్యూటర్ ఆపరేటర్ రాజు,తదితరులు పాల్గొన్నారు.

## పోలేపల్లిలో ముదిరాజ్‌ల ఆత్మీయ సమ్మేళనం

### -అధ్యక్షులు తిరుపతయ్య, మడిగే శ్రీనివాస్

**బొంరాస్‌పేట్,జనవరి28,ప్రభాతవార్త ః**
దుద్యాల్ మండలం పోలేపల్లి గ్రామంలో సోమవారం ఉదయం 11:30 గంటలకు ముదిరాజ్‌ల అత్మీయ సమ్మేలనం నిర్వహించడం జరుగుతుందని మండల అధ్యక్షులు తిరుపతయ్య,మడిగే శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలేపల్లి ఎల్లమ్మ అమ్మ వారి అశీస్సు లతో సమ్మేలనము ఉంటుంది కావున దుద్యాల్ మండలంతో పాటు మిగత మండలాలకు చెందిన ముదిరాజ్‌లు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ నాయకులు సింహాద్రి, రవిందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతి నివేదన పాదయాత్రకు విశేష స్పందన : ప్రశాంత్‌రెడ్డి

**యాచారం, జనవరి 28 ప్రభాతవార్త**
బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్‌రెడ్డి చేపట్టిన ప్రగతి నివేదన యాత్ర శనివారం ఏడవ రోజు మండలంలోని మొండిగౌరెల్లి గ్రామంలో కొనసాగింది. యాత్ర సందర్భంగా ఆయన గడప గడపకు తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా సమస్యల పరిష్కారానికి, మౌళిక వసతుల కల్పనకు ముఖ్యమంత్రి కెసిఆర్ చేపడుతున్న పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో ప్రజల జీవన ప్రమాణాలు పెరిగాయన్నారు. గత ఎనిమిది సంవత్సరాల కాలంలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించడానికి, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకోవడానికే ప్రగతి నివేదన యాత్ర చేపట్టినట్లు ఆయన తెలిపారు. గ్రామంలో పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల కోసం ప్రభుత్వం సుమారు రూ. 10.40 కోట్లు ఖర్చు చేసినట్లు ఆయన తెలిపారు. గ్రామానికి చెందిన సుమారు 241 మందికి వివిధ రకాల పెన్షన్ల కోసం ప్రతి నెలా రూ. 5.26 లక్షలు, రైతుబంధు పథకం ద్వారా సుమారు 671 మంది రైతులకు దాదాపు రూ. 83.32 లక్షలు, రైతుభీమా పథకంతో 11 మంది రైతులకు రూ. 55 లక్షలు, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకంతో సుమారు 64 మందికి రూ. 51.50 లక్షలు, 62 మందికి కెసిఆర్ కిట్‌లను పంపిణీ చేసినట్లు తెలిపారు. గ్రామంలో అసైన్డ్ భూముల సమస్యలు ఉన్నాయని, ఇదే విషయమై ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి తహసీల్దార్, ఆర్‌ఐలతో స్వయంగా మాట్లాడారని, అధికారులు స్వయంగా గ్రామానికి వచ్చి అసైన్డ్ భూముల సమస్యలు పరిష్కరించారన్నారు. గ్రామంలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజి నిర్మాణం కోసం రూ. 5 లక్షలు, సీసీ రోడ్లు, ఇతర అభివృద్ధి పనులకు ఎమ్మెల్యేతో మాట్లాడి నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం గ్రామపంచాయితీ కార్మికులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసి చిన్నోళ్ల జంగమ్మ యాదయ్య, మండల పార్టీ అధ్యక్షుడు కర్నాటి రమేష్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి పాశ్చ భాష, పిఎసిఎస్ చైర్మన్ రాజేందర్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ బండమీది కృష్ణ, గ్రామశాఖ అధ్యక్షుడు కట్టెల కృష్ణ, ప్రధాన కార్యదర్శి, వార్డు సభ్యులు, పిఎసిఎస్ డైరెక్టర్ స్వరూప, కొత్తపల్లి ఎంపిటిసి సమతమ్మ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తలారి మల్లేష్, నాయకులు రాజునాయక్, బ ంటి యూత్ ఫోర్స్ సభ్యులు పాల్గొన్నారు.



గ్రామపంచాయితీ కార్మికులతో మాట్లాడుతున్న మంచిరెడ్డి ప్రశాంత్‌రెడ్డి

## విద్యాభివృద్ధికి నా వంతు సహకారం అందిస్తా

### డిసిసిబి చైర్మన్ బుయ్యని మనోహర్‌రెడ్డి



విద్యార్థులకు ఎమ్మెల్యే మహేష్‌రెడ్డితో కలిసి స్టడి మెటిరియల్ అందజేస్తున్న డిసిసిబి చైర్మన్ బుయ్యని మనోహర్‌రెడ్డి,

**కుల్కచర్ల, జనవరి28, ప్రభాతవార్త :**
విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టపడి చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణులై పాఠశాలకు,ఉపాధ్యాయులకు,తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకురావాలని ఉమ్మడి రంగారెడ్డి జిల్లాల డిసిసిబి చైర్మన్ బుయ్యని మనోహర్‌రెడ్డి అన్నారు. శనివారం వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలంలోని ముజాహిద్‌పూర్, బండవెల్కిచర్ల,కుస్మసముద్రం,ఇప్పపల్లి ,కుల్కచర్ల తదితర పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా స్టడి మెటిరియల్ అందజేశారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని వారి ఎదుగుదలకు విద్య ఎంత అవసరమో అందులో ఉత్తీర్ణత సాధించడం కూడా అంతే అవసరమని అందుకు సహకారం అందించేది బిఎమ్ ఆర్ ఫౌండేషన్ ద్వారఅందిస్తున్న స్టడి మెటిరియల్ అని ఆయన తెలిపారు. గతంలో విద్యార్థులకు 11 పేపర్లు ఉండేవని ప్రస్తుతం ప్రభుత్వం వాటిని 6 పేపర్లుగా మార్చిందని విద్యార్థులు గ్రహించి చదువుకోవాలని సూచించారు.10వ తరగతి పరీక్షలకు కేవలం 70రోజులకు మంచి లేదని స్టడి మెటిరియల్ ద్వార ప్రతిరోజు 2గంటలు చదివితే అనుకున్న పలితాలు సాదించవచ్చని తెలిపారు.ఈ స్టడి మెటిరియల్ నిష్ణాతులైన ఉపాధ్యాయులు,ఉన్నత చదువులు చదివిన అద్యాపకులచే ప్రత్యేకంగా తీర్చిదిద్దబడిందని ఖచ్చితంగా ఇది విద్యార్థుల అభివృద్ధికి దోహదపడుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రయివేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు రాణించాలని అందుకనుగునంగా సహకారం అందించేందుకు ఎప్పుడూ ముందుంటానని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.విద్యార్థులు పాఠశాలల్లో ఉపాద్యాయులు చేప్పే పాఠ్యాంశాలను శ్రద్దగా విని ఆకలింపు చేసుకోవాలని క్రమశిక్షణతో కూడిన నాణ్యమైన విద్యను నేర్చుకున్నప్పుడే భావి తరాలకు మనం విజ్ఞానాన్ని అందించగలమని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మహేష్‌రెడ్డితో పాటు ఆయా పాఠశాలల ప్రదానోపాద్యాయులు,ఉపాద్యాయ బృందం,ఆయా పాఠశాలల సర్పంచులు,ఎంపిటిసిలు,ఎంపిపి సత్యమ్మ హరిశ్చందర్,జడ్‌పిటిసి రాందాస్‌నాయక్,కుల్కచర్ల సర్పంచ్ సౌమ్య వెంకట్‌రాంరెడ్డి,ఎంపిటిసిల ఫోరం మండల అద్యక్షుడు రాంలాల్,బిఆర్ఎస్ పార్టి మండల అద్యక్షుడు శేరి రాంరెడ్డి, ఎమ్ఇఒ అబీబ్ ఆహ్మద్,మాజి ఎంపిటిసిలు,సర్పంచులు నాయకులు మొగులయ్య, వెంకటయ్య,కుల్కచర్ల రైతుమిత్ర సంఘం అద్యక్షుడు ఏదుల సత్యయ్య,తదితర టిఆర్ఎస్ నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలతో అన్ని వర్గాలకు ఎంతో మేలు

### -ఈ-శ్రమ్ కార్డు నమోదుకు అనూహ్య స్పందన

**ఘట్‌కేసర్, జనవరి 28, ప్రభాతవార్త:**
కేంద్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి అనేక పథకాలను అమలు చేస్తుందని మేడ్చల్ రూరల్ జిల్లా అధ్యక్షులు పి.విక్రమ్‌రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ శివారెడ్డిగూడలోని బంధన్‌ఫంక్షన్‌హాలులో శనివారం బిజెపి మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో ఈ-శ్రమ్ కార్డు నమోదు శిభిరం నిర్వహించారు. జిల్లా పార్టీ అధ్యక్షులు పి.విక్రమ్‌రెడ్డి ముఖ్యఅతిధిగా విచ్చేసి నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఘట్‌కేసర్ మున్సిపల్ అధ్యక్షులు విప్పర్ల హనుమాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్య క్రమానికి కార్మికుల నుంచి విశేష స్పందన వచ్చి ంది. దాదాపు వెయ్యిమంది దాకా అసంఘటిత రంగ కార్మికులు వచ్చి ఈ- శ్రమ్ కార్డు కోసం పేర్లు నమోదు చేసుకున్నారు. బిజెపి నాయకులు పలు కౌంటర్లు ఏర్పాటు చేసి కార్మికుల ఆధార్‌తో నమోదు చేయించారు. ఈ-శ్రమ్ కార్డుతో కలిగే ప్రయోజనాలను నాయకులు వివరించారు. భవననిర్మాణరంగ కార్మికులు, కూలీలు, ఆటోడ్రైవర్లు, దుకాణాల్లో పని చేసే కూలీలు తదితరులు పెద్ద సంఖ్యలో వచ్చి నమోదు చేసుకున్నారని వారికి కార్డులు రాగానే పంపిణీ చేస్తామని హనుమాన్ తెలిపారు. ఈకార్యక్రమంలో సీబీఎఫ్‌సీ సభ్యులు కొమ్మిడి మహిపాల్‌రెడ్డి, నాయకులు సోమసాని రమేశ్, గుండ్ల రామతీర్థ, బొక్క రవీందర్‌రెడ్డి,పల్లె మధుసూధన్‌గౌడ్, చుక్కల రవిశంకర్, కెఎల్‌జి ప్రసాద్, అజయ్‌యాదవ్,పడిగెం వీరేశం,సిద్దిరాజు,అనిల్,లంబ పవన్,సురేంద్ర, పల్లె శివ,బిల్లా ప్రవీణ్,సాయిప్రసాద్, వీరారెడ్డి,మోటె మధు,వాలీంటర్లు పాల్గొన్నారు.



శివారెడ్డిగూడలో ఈ-శ్రమ్ కార్డుల నమోదు ప్రారంభిస్తున్న జిల్లా బిజెపి అధ్యక్షులు విక్రమ్‌రెడ్డి

## నేడు ఎన్ఎఫ్‌సీ హౌసింగ్‌సొసైటీ ఎన్నికలు

### -పోటీలో 13 మంది అభ్యర్థులు

**ఘట్‌కేసర్, జనవరి 28, ప్రభాతవార్త:** మేడ్చల్ జిల్లా ఎన్ఎఫ్‌సీ ఎంప్లాయిస్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ (టిబి-162) ఎన్నికలు ఆదివారం జరుగుతున్నాయి. మొత్తం 14 మంది నామినేషన్లు వేయగా ఒకరు ఏకగ్రీవం కావడంతో పోటీలో 13 మంది బరిలో నిలిచారు. ఘట్‌కేసర్ మున్సిపల్ ఎన్ఎఫ్‌సీనగర్‌లోని ఉద్యోగుల హౌసింగ్ సహకార సొసైటీ మేనేజి ంగ్ కమిటీ ఎన్నికలకు సంబంధించి ఈనెల 29న ఎన్నికలు నిర్వహించేందుకు మేడ్చల్ జిల్లా సహకారశాఖ డిప్యూటీ డైరెక్టర్ వి.నాగలింగచారీ ఆధ్వర్యంలో తగిన ఏర్పాట్లు చేశారు. సొసైటీలో మొత్తం 9 మంది డైరెక్టర్లను ఎన్నుకోనుండగా జనరల్ కేటగిరికి 6, మహిళ-2, ఎస్సీ/ఎస్టీలకు 1 చొప్పున స్థానాలను రిజర్వు చేశారు. సొసైటీలో మొత్తం 2,863 మంది ఓటర్లు ఉండగా వీరిలో 2,460 మంది పురుషులు, 403 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. మలాలీ టిఎస్‌హెచ్‌బికాలనీ, ఆనందనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కమ్యూనిటీ హాలులో ఆదివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు పోలింగ్ నిర్వహించి ఫలితాలను వెల్లడించనున్నారు. ఎస్సీ/ఎస్టీ స్థానంలో బి.లక్ష్మణ్‌నాయక్ ఒకరే నామినేషన్ వేయగా ఏకగ్రీవం అయ్యారు. మహిళాకేటగిరిలోని 2 స్థానాలకు గాను కొమ్మగోని రమాదేవి, పి.పద్మావతి, బి.అరుణదేవి, కె.లతలు పోటీలో ఉన్నారు. జనరల్ కేటగిరిలోని 6 స్థానాలకు గాను బొక్క ప్రభాకర్‌రెడ్డి, విబి.వెంకటనారాయణ, ఆల్వ వీరారెడ్డి, బి.రూప్‌చ ంద్, వసంతరావు, కనపాల జక్కయ్య, ధరావత్ నీమా, బి.సోమయ్య, చెట్ల రాజులు పోటీలో ఉన్నారు. పోటీలో ఉన్న అభ్యర్థులు ఘట్‌కేసర్ మున్సిపల్ ఎన్ఎఫ్‌సీనగర్, మౌలాలి హౌసింగ్‌బోర్డు ప్రాంతా ల్లో ఓటర్లను కలుసుకొని తమకు మద్దతు తెలిపి ఓట్లు వేయాలని గత కొన్ని రోజులుగా ప్రచారం చేస్తున్నారరు. కాగా ఆదివారం పోలింగ్ ముగిసిన తర్వాత ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను ప్రకటించనున్నట్లు ఎన్నికల అధికారులు తెలిపారు.

## డాక్టర్ హనుమంత్‌రావుకు శుభాకాంక్షలు

**మేడ్చల్, జనవరి 28. ప్రభాతవార్త ః**
పద్మశ్రీ అవార్డుకు ఎంపికైన స్వీకార్ ఉప్‌కార్ ఫౌండర్ చైర్మన్ డాక్టర్ హనుమంత్ రావుకు మేడ్చల్ మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు సుదర్శన్ శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపాడు.



డాక్టర్ హనుమంత్‌రావును కలిసిన మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు సుదర్శన్

## గురుకుల్‌లో స్టేడియం నిర్మించేందుకు కృషి



ఘట్‌కేసర్‌లోని గురుకుల్ మైదానాన్ని పరిశీలిస్తున్న శాట్స్ చైర్మన్ అంజనేయగౌడ్ తదితరులు

**ఘట్‌కేసర్, జనవరి 28, ప్రభాతవార్త:**
ఘట్‌కేసర్‌లోని గురుకుల్ మైదానంలో మినిస్టేడియం నిర్మించేందుకు కృషి చేస్తామని రా ష్ట్ర స్పోర్ట్స్ ఆథారిటీ చైర్మన్ డాక్టర్ అంజనేయగౌడ్ తెలిపారు. ఘట్‌కేసర్‌లోని గురుకుల్ విద్యాసంస్థ మైదానాన్ని శనివారం ఆయన సందర్శించారు. మాజీ ఎంపిపి బండారి శ్రీనివాస్‌గౌడ్ విజ్ఞప్తి మేరకు ఆయన గురుకుల్‌ను పరిశీలించి నిర్వహణ క్రీడలపై చర్చించారు. క్రీడాకారుల కోసం మిని స్టేడియం, వాకి ంగ్‌ట్రాక్ నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా శాట్స్‌చైర్మన్ అంజనేయగౌడ్ మాట్లాడుతూ స్టేడియం ఏర్పాటు కోసం ప్రతిపాదనలు పంపిస్తామని తెలిపారు. కౌన్సిలర్లు చందుపట్ల వెంకట్‌రెడ్డి, కొమ్మగోని రమాదేవి, బండారి అంజనేయులు, ప్రిన్సిపాల్ నారాయణరెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు రజిని, సుబ్బయ్య, మాజీ ఎంపిటిసి మేకల నర్సింగ్‌రావు, నాయకులు బర్ల హరిశంకర్, కందకట్ల మాధవరెడ్డి, బబ్బురి శ్రీనివాస్, ఎండి.సిరాజ్, నాగేశ్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నాల పనులు చేపట్టేందుకు పరిశీలన



**నాగారం జనవరి 28,ప్రభాతవార్త :**
నాగారం మున్సిపాలిటీలోని దాయరకుంట నుండి చర్లపల్లి వరకు గల నాల పనులు చేపట్టేందుకు శనివారం మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి కమిషనర్ వాణిరెడ్డి,హెచ్ఎండిఎ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ కార్యక్రమంలో హెచ్‌డిఎండిఎ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పద్మజ,శ్రీనివాస్ గౌడ్,కౌకుంట్ల అనంతరెడ్డి,సుర్వి శ్రీనివాస్ గౌడ్,స్థానిక నాయకులు కొమురెల్లి సుధాకర్ రెడ్డి,గూడూరు ఆంజనేయులు గౌడ్,మోకు జగన్మోహన్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## ధర్మాన్ని పరిరక్షించాలి : శివయ్య స్వామి



భక్తజనులతో శివయ్యస్వామి

**శంకర్‌పల్లి, జనవరి 28, ప్రభాతవార్త :**
ప్రతి ఒక్కరు ధర్మాన్ని పరిరక్షించేందుకు నడుంబిగించాలని యానగొంది సూర్యనంది క్షేత్రం మహాయోగిని రూపరహిత అహింస యేగశ్వర వీరధర్మ జమాత(మాణికేశ్వరి మాత) ఆశ్రమ కార్యదర్శి శివయ్య స్వామి తెలిపారు. కొత్తపల్లి గ్రామంలోని మాణికేశ్వరి మాత ఆలయ 18వ వార్షికోత్సవం నిర్వహించారు. ఏకాదశ రుద్రాభిషేకం, శ్రీమహాగాయత్రి యజ్ఞం, అమ్మవారి పాద పుజ, భజన కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా భక్తులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.... ధర్మం నశిస్తున్నది కావున భక్తజనులందరూ ధర్మం కోసం కృషి చేయాలన్నారు. భక్తిని పెంపొందించుకుంటే భగవంతుడు ఎల్లవేళలా కాపాడుతాడన్నారు. పిల్లలకు చిన్ననాటి నుంచే నైతిక విలువలను, భక్తిభావం, సంస్కృతి సాంప్రదాయాలను నేర్పాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఆలయ కార్యదర్శి హరిశంకర్,అర్చకులు లింగం, ఆంజనేయులు, కోశాధికారి విశ్వంచారి, సలహాదారులు మాణిక్యం, గౌరవ అధ్యక్షులు లింగారెడ్డి, దారం నర్సింలు, ప్రభు తదితరులు ఉన్నారు. అన్నదాన కార్యక్రమం ఘనంగా జరిగింది. చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య హాజరై మొక్కలు తీర్చుకున్నారు. తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## సిఎం కెసిఆర్ రైతుల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి

**శంకర్‌పల్లి, జనవరి 28, ప్రభాతవార్త :**
సీఎం కేసీఆర్ రైతుల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే కాలె యాదయ్య తెలిపారు. శంకర్‌పల్లి మణిగార్డెన్‌లో శనివారం మండల బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... సీఎం రైతుల కోసం కృషి చేస్తూ రైతుబాంధవుడుగా మిగిలిపోతాడన్నారు. ఆడపిల్లల పెళ్లిళ్ల కోసం షాదీముబారక్, కళ్యాణలక్ష్మి పథకాలను ప్రవేశపెట్టాడని గుర్తు చేశారు. రైతుబంధు, రైతుబీమా పథకాలను ప్రవేశపెట్టి రైతుల గుండెల్లో చిరస్థాయిగా నిలుస్తాడని కొనియాడారు. కార్యకర్తలే పార్టీకి కొండంత అండని, నాయకులు, కార్యకర్తలను కలుపుకుని పోవాలని సూచించారు. పార్టీలో పనిచేస్తున్న కార్యకర్తలకు పార్టీ తగిన గుర్తింపునిస్తుందన్నారు. రాబోయే ఎన్నికల్లో పార్టీ కార్యకర్తలు, నాయకులు సైనికుల వలె పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ఇంటింటికి ప్రచారం చేయాలన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ గోవర్ధన్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మెన్ పాపారావు, వైస్ చైర్మెన్ కురుమ వెంకటేష్, మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు గోపాల్, మున్సిపల్ అధ్యక్షుడు వాసుదేవ్, జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు రవీందర్‌గౌడ్, మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు నరసింహ్మారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ రాజునాయక్, సర్పంచులు పొడవు శ్రీనివాస్, మాణిక్‌రెడ్డి, నర్సింహ్మారెడ్డి, సత్యనారాయణ, టీఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు ఇంద్రసేనారెడ్డి, మాసన్నగారి రాఘవేందర్‌రెడ్డి, నాయకులు గోపాల్‌రెడ్డి, హన్మం త్‌రెడ్డి, సురేందర్‌గౌడ్, నరసింహ, ఒగ్గు అంజయ్య, లక్ష్మణ్, దశరథ్ ఉన్నారు.

## నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ



నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

**బొంరాస్‌పేట్,జనవరి28,ప్రభాతవార్త ః**
వికారాబాద్ జిల్లా పిఆర్‌టీయు అధ్యక్షులు చంద్రశేఖర్ ముఖ్యఅతిథిగా పాల్గొని ఐఈఆర్‌పి నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐఈఆర్‌పి సంఘం పిఆర్‌టీయులో భాగమేనని అన్నారు.క్యాలెండర్ ఆవిష్కరణకు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో పిఆర్‌టీయు నాయకులు వెంకటగిరి, యాదయ్య, హరిచందర్,ఐఈఆర్‌పి రాష్ట్ర నాయకులు గంగమ్మ,జిల్లా అధ్యక్షులు ప్రశాంత్, ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్,ఉపాధ్యాక్షులు శ్రీనివాస్,ప్రియాంక, వీరమణి,మోహన్,తదితరులు పాల్గొన్నారు.

## దాతల సేవలు మరువలేనివి : శేరి రాంరెడ్డి

**కుల్కచర్ల, జనవరి28, ప్రభాతవార్త;**
దాతల సేవలు మరువలేనివని బిఆర్ఎస్ పార్టి అద్యక్షుడు శేరి రాంరెడ్డి అన్నారు.శనివారం వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలోని ఆయన అధ్యక్షతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కామునిపల్లి గ్రామానికి చెందిన కీర్తిశేషులు కె.నరసింహరెడ్డి జ్ఞాపకార్థం ఆయన సమీప భందువు కె.జనార్ధన్‌రెడ్డి రోగులకు అవసరమైన 20,000విలువచేసే వీల్‌చైర్,బెడ్,మంచం కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్ చంద్రప్రకాష్‌కు బహూకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల్కచర్ల మండలంలో వివిద రూపాల్లో పేదలకు సహాయ సహకారాలు అందించేందుకు దాతలు ముందుకు వస్తుండటం వుభ పరిణామమని ఆయన అన్నారు.ఈ సందర్బంగా ప్రాథమిక ఆరోగ్యకేంద్ర సిబ్బంది దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ప్రదాన కార్యదర్శి గజ్జి లక్ష్మయ్య,వార్డు మెంబర్ గజ్జి వెంకటయ్య,కృష్ణారెడ్డి,బిచ్చన్న,లొడ్డ నర్సిములు,వైద్య సిబ్బంది ,స్టాఫ్‌నర్స్ సాజన్,ఆయా యాదమ్మ పాల్గొన్నారు.

## మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం : చైర్మన్

### వాటర్ ట్యాంక్ నిర్మాణానికి స్థలం పరిశీలన



**నాగారం జనవరి28,ప్రభాతవార్త :**
మంచినీటి సమస్య శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తున్నామని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి పేర్కొన్నారు.మున్సిపాలిటీ పరిధిలోని 8,9వ వార్డులలో శనివారం జలమండలి అధికారులతో కలిసి మంచినీటి ట్యాంక్ నిర్మాణ పనులకు స్థలాన్ని పరిశీలించారు.వార్డు ప్రజలకు మంచినీరు సరఫరా అంతరాయం జరగకుండా 9లక్షల సామర్థ్యం గల మంచినీటి ట్యాంకును నిర్మించాలని జలమండలి అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వాణిరెడ్డి,డిఈ రఘు,జిఎం.శ్రీనివాస్ రెడ్డి,డిజిఎం నాగరాజు,కౌన్సిలర్లు,నాయకులు,కొమిరెల్లి,సుధాకర్ రెడ్డి,కౌకుంట్ల కృష్ణారెడ్డి, కాలనీ వాసులు,తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సహాయం

**కుల్కచర్ల, జనవరి28, ప్రభాతవార్త;** పేదల కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని కెఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ బుయ్యని మనోహర్‌రెడ్డి అన్నారు. శనివారం వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిదిలోని చాపలగూడెం గ్రామంలో అకస్మికంగా మరణించిన గుంటి నర్సమ్మ అంత్యక్రియలకు 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.గ్రామస్థుల ద్వార విషయం తెలుసుకున్న ఆయన అందుబాటులో లేకపోవడంతో ట్రస్ట్ సబ్యుల ద్వార ఆర్థిక సహాయం అందించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ పేదలు ఇబ్బందులకు గురి అయ్యే సమయంలో వారిని ఆదుకోవడమే లక్ష్యంగా కెఎస్ఆర్ ట్రస్ట్ పనిచేస్తుందని ఆయన తెలిపారు.మున్ముందు మరికొన్ని సేవా కార్యక్ర మాలు నిర్వహించిందుకు కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సబ్యులు చాపలగూడెం సర్పంచ్ గండి లక్ష్మణ్,మాజి సర్పంచ్ డాక్టర్ జానకిరామ్, వెంకటయ్య,నర్సిములు,నర్సయ్య,బిచ్చయ మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.